ప్రజాశక్తి

ఆదివారం 22 డిసెంబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





భవానీ దీక్షల విరమణ ప్రారంభం

● భక్తి శ్రద్ధలతో గిరి ప్రదక్షిణలు ● 40 వేల మంది భవానీలు రాక

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం భవానీ దీక్షల విమరణలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం 5.45 గంటలకు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్. రామారావు, ఉప కార్యనిర్వహణాధికారి రత్నరాజు, వైదిక కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, ఇతర సిబ్బంది దుర్గమ్మ ప్రధానాలయం ప్రాంగణం వద్ద నుండి మహామండపం సమీపంలోని హోమగుండాల వద్దకు చేరుకొని అగ్ని ప్రతిష్టాపనతో కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఉదయం 6.30 గంటలకు దుర్గమ్మ దర్శనం ప్రారంభించారు. వేలాది మంది భవానీలు గిరి ప్రదక్షిణ చేసుకొని దుర్గమ్మ దర్శనం చేసుకున్నారు. మాల విరమణ కార్యక్రమం నిర్వహించారు. హోమగుండాల వద్ద పూజా ద్రవ్యాలు సమర్పించుకొన్నారు. తొలిరోజు 40 వేల మంది భవానీలు దుర్గమ్మను దర్శించుకొన్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈనెల 25వ తేదీ వరకు జరిగే దీక్షా విరమణలను పురస్కరించుకొని అందరికీ ఉచిత దర్శనాలు కల్పించినట్లు తెలిపారు. అంతరాలయం, దర్శన టికెట్లు ఉండవని, ఆర్జిత సేవలు నిలుపుదల చేశామని చెప్పారు. ప్రతిరోజూ తెల్లవారుజామున 3 గంటల నుండి రాత్రి 11 గంటల వరకూ దుర్గమ్మ దర్శనం కల్పిస్తున్నట్లు చెప్పారు. దీక్షల విరమణకు వచ్చే వారి సౌకర్యార్థం ప్రత్యేక యాప్ అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతితో భవానీ దీక్షల విరమణలు పూర్తవుతాయని తెలిపారు.



నష్టం... రైతుకు కష్టం...

● పరిహారం చెల్లించిన భూముల్లో ధాన్యం సేకరణ నిల్

● వరదలకు 21,454.82 హెక్టార్లలో పొలాలు మునక

● బాధిత రైతులు 35,472 మంది

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

వరదలకు పంటలు ముంపు బారినపడి సర్వం కోల్పోయిన రైతులకు పెద్ద కష్టం వచ్చిపడింది. ముంపునకు గురైన పొలాల్లో అంతోఇంతో ధాన్యం దిగుబడులు వస్తే రైతు సేవా కేంద్రాల్లో కొనే పరిస్థితి లేకుండా పోయింది. ఈ ఏడాది సెప్టెంబర్, అక్టోబరుల్లో వచ్చిన కృష్ణా, బుడమేరు వరదలు, ఏలూరు కాల్వకు గండిపడడంతో కంకిపాడు, గన్నవరం, ఉంగుటూరు, నందివాడ, పెదపారుపూడి మండలాల్లోని పలు గ్రామాల్లో వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. కృష్ణాపరీవాహక ప్రాంతంలోని పెనమలూరు, కంకిపాడు, తోట్లవల్లూరు, పమిడిముక్కల, ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి, అవనిగడ్డ, నాగాయలంక తదితర మండలాల్లో కూడా పలు పంటలు మునిగిపోయాయి. కృష్ణాజిల్లాలో 53,014 ఎకరాల (21,454.82 హెక్టార్లు)లోని వరి పంటకు 33 శాతానికిపైగా నష్టం వాటిల్లింది. 35,472 మంది రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున 53 కోట్లా 63 లక్షల 70 వేల 420 రూపాయలను ప్రభుత్వం పరిహారంగా అందించింది. అయితే వరదలకు దెబ్బతిన్న వరి పొలాల్లో ముంపు తగ్గిన తర్వాత కొందరు రైతులు ఊడ్పులు (చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటారు) ఊడ్చారు. దీంతో కొంత మేర ఈ పొలాల్లోనూ ధాన్యం దిగుబడులు వస్తున్నాయి. అయితే ఈ ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల్లో (ఆర్ఎస్‌కెలు) విక్రయించేందుకు తీసుకెళితే ధాన్యం సేకరణ వెబ్‌సైట్‌లో సంబంధిత రైతుల పేర్లు (మిగతా 2లో)

కృష్ణాజిల్లా డిఎంహెచ్‌ఒగా శర్మిస్ట



ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణిగా ఎస్.శర్మిస్టను నియమిస్తూ వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.టి.కష్ణబాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారుల బదిలీలు జరిగిన నేపథ్యంలో ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణిగా పనిచేస్తున్న ఆమెను కష్ణాజిల్లాకు బదిలీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన జి.గీతాబాయిని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

దయ, ప్రేమకు నిదర్శనం క్రిస్మస్ : మంత్రి



ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ప్రేమ, దయా గుణాలకు నిలువెత్తు నిదర్శనం క్రిస్మస్ అని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని నిర్మలా కాన్వెంట్‌లో శనివారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 12 ఏళ్లపాటు తనకు విద్యనందించి క్రమశిక్షణ నేర్పించిన ఇదే స్కూల్లో క్రిస్మస్ వేడుకలకు హాజరవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.

నేడు సిపిఎం సెంట్రల్ సిటీ 23వ మహాసభ

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ 23వ మహాసభ ఆదివారం అజిత్‌సింగ్‌నగర్ పైపుల రోడ్డు సెంటర్‌లో జరుగుతుందని ఆ పార్టీ సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు తెలిపారు. మహాసభలో భాగంగా ఉదయం 8 గంటలకు బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. అనంతరం రాయల్ బ్యాంక్వ్యాట్ హాలు (ఆర్ కోటేశ్వరరావు, ఎం డేవిడ్ నగర్)లో ప్రతినిధుల సభ జరుగుతుందని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె శ్రీదేవి పాల్గొంటారని తెలిపారు.

వార్తలు లోపలి పేజీల్లో



విజయవాడ శిఖామణి సెంటరులో నిరసన తెలుపుతున్న అంధ్ర మాల్యాద్రి, వి.వెంకటేశ్వర్లు, జి.నటరాజు, జి.క్రాంతి తదితరులు

అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన వెల్లువ

అమరావతి ఐకాన్‌లో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - తాడేపల్లి : గుంటూరు జిల్లా తాడేపల్లిలోని అమరావతి ఐకాన్ అపార్ట్‌మెంట్స్ క్లబ్ హౌస్‌లో శుక్రవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విజయవాడ జోన్ ఫెలోషిప్‌కు చెందిన బండి శ్రీనివాసరెడ్డి (జోసఫ్) క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించారు. తోటివారి పట్ల దయ, ప్రేమ, జాలి గుణాల గురించి క్రీస్తు బోధించారని గుర్తుచేశారు. త్యాగం, సేవకు నిలువెత్తు నిదర్శనం క్రిస్మస్ అని పేర్కొన్నారు. అందువల్ల క్రీస్తును ప్రేమించేవారు సమాజాన్నీ ప్రేమిస్తారని తెలిపారు. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి, అమరావతి బాలోత్సవం బాధ్యులు పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ దేశంలో అన్ని మతాలకు చెందిన 26 సాంస్కృతిక పండుగలు ఉన్నాయని, భిన్నత్వంలో ఏకత్వంగా వీటిని ప్రజలంతా జరుపుకుంటున్నారని గుర్తుచేశారు. అమరావతి ఐకాన్లో కూడా అన్ని మతాలకు చెందిన పండుగలు ఐక్యంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు అన్ని అపార్టుమెంట్లలోనూ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పాటలు, సంగీత కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అమరావతి ఐకాన్ అపార్టుమెంట్‌వాసులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అమరావతి ఐకాన్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు చేశారు. గతం నుండి కూడా అమరావతి ఐకాన్లో అన్ని మతాలకు చెందిన పండుగలను, మార్చి 8న మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం వంటి మంచి సాంప్రదాయంగా వస్తోంది.


అమరావతి ఐకాన్లో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం


క్రిస్మస్ వేడుకల్లో అమరావతి ఐకాన్ అపార్టుమెంట్‌వాసులు

కలెక్టర్, సిపి, విఎంసి కమిషనర్ పర్యవేక్షణ





ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో భవానీ దీక్షల విరమణ శనివారం ప్రారంభమైంది. దీక్షల విరమణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర దీక్షల విరమణల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆలయ ఈవో కేఎస్ రామారావు, ఉప కార్యనిర్వహణ అధికారి రత్నరాజు పాల్గొన్నారు.

వైసిపి అధినేత జగన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : వైసిపి ఆధ్వర్యాన శనివారం మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వై.ఎస్.జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని కంట్రోల్ రూమ్ సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేశారు. వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి రుహుల్లా, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు అవుతు శ్రీ శైలజ, బెల్లం దుర్గ, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంఎల్ఎ మల్లాది విష్ణు, వైసిపి నాయకులు షేక్ ఆసిఫ్ పాల్గొన్నారు.



నష్టం...రైతుకు కష్టం...

(మొదటి పేజీ తరువాయి)

కనిపించడం లేదు. దీంతో సంబంధిత రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆర్‌ఎస్‌కెల ద్వారా సేకరించే ధాన్యానికి 75 కిలోల బస్తాకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) రూ.1740 ఇవ్వాల్సి ఉండగా మిల్లర్లు తేమశాతం, ఇతర వంకలు పెట్టి కోత పెడుతున్నారు. ఆర్‌ఎస్‌కెల్లో కొనుగోలు చేయని ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో మరింత తక్కువ ధరలకు అమ్ముకోవాల్సి వస్తోంది.

సిఎం మాటలు ఆచరణకు వచ్చేనా?

ఇటీవల పెనమలూరు నియోజకవర్గంలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి రైతులు ఈ సమస్యను తీసుకెళ్లారు. ఆ సమయంలో అక్కడే ఉన్న కలెక్టర్ డి.కె.బాలాజీని సిఎం చంద్రబాబు వివరాలడిగి తెలుసుకున్నారు. పరిహారం అందించిన పొలాల వివరాలను ఆన్‌లైన్ నుంచి తొలగించినట్లు తెలిపారు. దీంతో సిఎం పరిహారం అందిన భూముల్లోని పంటలను సేకరించేందుకు కూడా అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆదేశాలు తర్వగా అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

CHANGE OF NAME

I, **MOHAMMAD SIRAJUDDIN BASHA (old name)** Door.No.F No.SF2, D.No.19-738/5, Amma Residency, Murali Nagar, Vijayawada Urban NTR District ,Andhra Pradesh My Name has been changed to **MOHAMMED SIRAJUDDIN BASHA (New name)**.Hereafter my name is known as **MOHAMMED SIRAJUDDIN BASHA.**

చెక్కులు, ప్రాంసరీ నోట్లు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, కృష్ణలంక, పాత పోలీసుస్టేషన్ రోడ్డు, డోరు నెం. 41-5-50 కాపురస్తుడు జి.ఎల్.ఎన్. శాస్త్రి గారి కుమారుడు జి.ఎస్. సత్యనారాయణ అను నేను ఎస్‌బిఐ, భాస్కరరావుపేట బ్రాంచి ఎకౌంట్ నెం. 20217317888కు సంబంధించి చెక్కు నెం. 367831 టు 367855, 282143, 282147, 282148, 282151, 282153, 282154, 282157, 282159, 282160ర్లు మరియు నాలుగు ప్రాంసరీ నోట్లను బ్యాగ్లో పెట్టుకొని ఏలూరు రోడ్డు నుండి ఇంటికి వెళ్లు మార్గములో ది.02-12-2024వ తేదీన జారిపడిపోయినవి. వెంటనే పరిసర ప్రాంతములలో వెతకగా ఎక్కడ కనపడలేదు. కావున పైన తెలిపిన చెక్కులు, ప్రాంసరీ నోట్లు ఎవరికైనా కనపడినయెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు చెక్కులు, ప్రాంసరీ నోట్లు ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.**9989311636**

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION), MOVVA
O.S. NO. 21/2021

Between :
IndianBank, Challapalli, rep by its Branch Manager, Challapalli .... Plaintiff
and
Saraswathi S.H.G. Mangalapuram rep by
1. Kolluri Vanaja.
2) Mathu Kumari
3. Kolluri Ratna Kumari
4. Kolluri Kejya Rani
5. Nallagulla Sitha
6. Nidamanuru Bujjimma
7. Lakshmipuram Rama Lakshmi
..... Defendants

To,
Nallagulla Sitha, W/o Venkateswara Rao, Mangalapuram, Challapalli Mandal.

పై నెంబరు దావాలో 5వ ప్రతివాదికి నోటీసు నిమిత్తం ది. 23-12-2024న పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు వాయిదా అయివున్నది. కావున మీరు స్వయంగా గానీ, లేక ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న యెడల తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

అవనిగడ్డ.
ది.21-12-2024

ఇట్లు
సనకా రఘురామప్రసాద్,
అడ్వకేట్, అవనిగడ్డ.
సెల్ : **9949988835.**

यूनियन बैंक ऑफ इंडिया | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
भारत सरकार का उपक्रम | (భారత ప్రభుత్వరంగ సంస్థ)

బెంజ్ సర్కిల్ శాఖ,
సితార టవర్స్, యన్.సి.ఐ.యన్ కాలని,
విజయవాడ-520010. ఫోన్: 9326716091.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిభందనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)లకు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకొబడిన** బ్యాంక్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ పేర్కొన్న స్థిరాస్తిని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు /హామీదారులు బకాయి పడిన దిగువ తెలిపిన బకాయిలు మొత్తం + వడ్డీ కాస్ట్స్, ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను **"ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నదో అలాగే" పద్ధతిలో తేది 10-01-2025న** అమ్మకం చేయుటకు నిర్ణయించారు.

ఇ-వేలం తేది & సమయం: 10-01-2025, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఋణగ్రహీతలు / హామీదారుల / సహ ఋణగ్రహీతలు, బకాయి మరియు రిజర్వుధర, ధరావత్తు వివరములు దిగువ తెలుపబడును

1) **ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: శ్రీ షేక్ కరిముల్లా,** తండ్రి: షేక్ బయాజీద్ వలీ మరియు **శ్రీమతి బుష్రా ఇఫ్రాత్,** భర్త: షేక్ కరిముల్లా, యద్దనపూడి వారి వీధి, విద్యాధరపురం, విజయవాడ-12.
స్థిరాస్థి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ ప్రాంతం, గన్నవరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం, కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, చిన్నఅవుట్‌పల్లి గ్రామపంచాయతీ ప్రాంతం, ఆర్.యస్.నెం.151/2లో మొత్తం 5178.80 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥లలో 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిశ్చిత ఉమ్మడి కుడి ఇంటి స్థలం ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి, **దక్షిణం:** డాక్టర్ లంకా వెంకటేశ్వరరావు భూమి ఆస్తి, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 5178.80 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥ల విస్తీర్ణంలో 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్య వాటాలో గల నివాస ఉమ్మడి స్థలం. **షెడ్యూల్-బి:** పైన పేర్కొన్న షెడ్యూల్‌లో "శ్రీ రామ్స్ గోల్డెన్ నెస్ట్" పేరుతో నిర్మించిన ఆర్.సి.సి రూఫ్డ్ అపార్ట్‌మెంట్‌లో జైత్రి బ్లాక్ మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.జె.డి-5 ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. పై నాలుగు సరిహద్దుల మధ్య 1650 చ॥అ॥ల (ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా, స్కూటర్ పార్కింగ్ ఏరియా) అన్ని సౌలభ్య హక్కులతో.
రూ. 36,54,676.80 పై (ముప్పై ఆరు లక్షల యాభై నాలుగు వేల ఆరు వందల డెభై ఆరు మరియు యనభై పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ.18,45,000/- **ధరావత్తు ధర రూ. 1,84,500/-**

2) **ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ యడ్ల శ్రీను (దరఖాస్తుదారుడు),** తండ్రి: వై సత్యనారాయణ, **2) శ్రీమతి యడ్ల రామలింగేశ్వరి (సహ దరఖాస్తుదారు),** భర్త: యడ్ల శ్రీను, 56-6-10/4, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ-10. & ఎఫ్.నెం.301, 2వ అంతస్తు, శ్రీ మారుతీ ప్లాజా, కానూరు, విజయవాడ-7. **3) శ్రీ యడ్ల శ్రీను (దరఖాస్తుదారుడు),** తండ్రి: వై సత్యనారాయణ, **4) శ్రీమతి యడ్ల రామలింగేశ్వరి (సహ దరఖాస్తుదారు),** భర్త: యడ్ల శ్రీను, ఎఫ్ నెంబర్-301 2వ ఫ్లోర్ శ్రీ మారుతీ ప్లాజా,కానూరు,విజయవాడ-7, **5)శ్రీ యడ్ల వంశీ సాయి (దరఖాస్తుదారు-విద్యా రుణం),** తండ్రి: యడ్ల శ్రీను, **6) శ్రీ యడ్ల శ్రీను (సహ-దరఖాస్తుదారు-విద్యా రుణం),తండ్రి:**వై సత్యనారాయణ, 57-12-6/1, ఎఫ్.నెం.236, 2వ అంతస్తు, ప్రియా చిల్డ్రన్ హాస్పిటల్ దగ్గర,న్యూ పి&టి కాలనీ,పంటకాలువ రోడ్, పటమట, విజయవాడ-10.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్ ఏ:కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, పటమట సబ్ రెడిస్ట్రార్, పెనమలూరు మండలం, కానూరు గ్రామం ఆర్.ఎస్.18/5, ఆర్ ఎల్ పీ.96/2011,ఆర్.ఎస్.18/5(పీ), ప్లాట్ నెం.11,12తో మొత్తం విస్తీర్ణం 476.66 చదరపు గజాల స్థలం: తూర్పు: యర్రంశెట్టి దేవి లలితాంబ ఆస్తి-78చ.అ, దక్షిణం: కలిదిండి వెంకాయమ్మ ఆస్తి-55చ.అ, పశ్చిమం: దేవరాజుగట్టు నాగశివకుమార్ ఆస్తి ఇతరులు-78చ.అ రోడ్డులో 58చ.అ పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య మొత్తం 476.66 చ.గ.లు లేదా 398.54 చ.మీ.ల విస్తీర్ణంలో 38 చ.అ.లు లేదా 31.77 చ.అ ఫ్లాండ్ యొక్క అవిభక్త పేర్కొనబడని ఉమ్మడి వాటా అన్ని సౌలభ్యం హక్కులతో కలిపి.**షెడ్యూల్ బి:** పైన పేర్కొన్న మొత్తం షెడ్యూల్-ఏ లో "శ్రీ మారుతి ప్లాజా" పేరుతో మరియు శైలిలో ఒక అపార్ట్‌మెంట్‌లు నిర్మించబడ్డాయి, దీనిలో ఫ్లాట్ నెం.301,2వ అంతస్తులో యడ్ల రామలింగేశ్వరి,భర్త:యడ్ల శ్రీను సేల్ డీడ్ నెం.7750/2012 తేదీ.05-11-2012,ఎస్.ఆర్.ఓ పటమట సరిహద్దులు: : తూర్పు:ఓపెన్ టూ స్కై,దక్షిణ:ఓపెన్ టూ స్కై,పశ్చిమ:ఓపెన్ టూ స్కై,ఉత్తరం:ఓపెన్ టూ స్కై(రోడ్ సైడ్). పైన ఉన్న నాలుగు సరిహద్దుల మధ్య 746చ.అ.,(ప్లింత్ ఏరియా 157చ.అ.,కామన్ ఏరియా 100చ.అ.అడుగులు,కార్ పార్కింగ్ ప్రాంతం దాని అన్ని సౌలభ్యం హక్కులతో.
రూ. 26,76,400.67 పై (ఇరవై ఆరు లక్షల డెభై ఆర వేల నాలుగు వందలు మరియు ఆరు ఏడు పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ.21,20,00/- **ధరావత్తు ధర రూ. 2,12,000/-**

3) **ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) కొప్పుల హారిక (దరఖాస్తుదారుడు), తండ్రి: వెంకట రత్నం, 2) కొప్పుల వెంకటరత్నం (సహ-దరఖాస్తుదారుడు),** తండ్రి: వెంకటరావు, 1-10-22/బి, యస్ 101, రిషివిల్లా అపార్ట్‌మెంట్స్, నజీర్‌పేట, సత్యసాయి నగర్, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201. **3) రాజపుత్ర మహేంద్ర కార్తీక్ సింగ్ (సహ-దరఖాస్తుదారు/హామీదారు),** తండ్రి: నాగేంద్ర బాబు, ఫ్లాట్ నెం:సి1, 3వ అంతస్తు, శ్రీ పద్మజ టవర్స్, యం.పి దాస్ వీధి, క్రాంబే రోడ్, స్వాతి థియేటర్ పక్కన, భవానీపురం, విజయవాడ-12.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ ఆఫీస్, గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్, విజయవాడ పరిధి, భవానిపురం, యం.పి.దాస్ వీధి, ఆర్.యస్.నెం.72/2, డి.నెం.76-8/9-12జి, మొత్తం 517 చ.గ.లు లేదా 432.279 చ.మీ.లలో 31.00 చ.గ.లు లేదా 25.92 చ.మీ.ల అవిభాజ్యపు ఉమ్మడి వాటా ఈ దిగువ హద్దులలో **తూర్పు:** పిసిపాటి శ్రీమన్నారాయణ గారి ఆస్తి 55.10 అడుగులు, **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు యం.పి దాస్ వీధి, ఏ మున్సిపల్ రోడ్ 82.08 అడుగులు, **పడమర:** క్రాంబే రోడ్, మున్సిపల్ రోడ్ 56.10 అడుగులు, ఉత్తరం: యస్.కె అలీ సాహెబ్ గారి ఆస్థి-82.08 అడుగులు. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 517 చ.గ.లు లేదా 432.2798 చ.మీ.లలో 31.00 చ.గ.లు లేదా 25.92 చ.మీ.ల ఉమ్మడి అవిభక్త వాటా గల స్థలం. **షెడ్యూల్-బి:** పైన పేర్కొన్న షెడ్యూల్‌లో ఆఫీస్ రూమ్ మరియు స్టోర్ రూమ్‌తో కూడిన ఆర్.సి.సి రూఫ్డ్ అపార్ట్‌మెంట్ "శ్రీ పద్మజ టవర్స్" పేరుతో మరియు శైలిలో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ రాజపుత్ర మహేంద్ర కార్తీక్ సింగ్, తండ్రి: నాగేంద్ర బాబు గారికి చెందినది (వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2604/2007, తేది: 21.03.2007, యస్.ఆర్.ఓ జిల్లా రిజిస్ట్రేషన్ విజయవాడ) ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఎగ్జిక్యూటెంట్ కార్ పార్కింగ్ ఆస్థి మరియు పాత్‌వే స్థలం, **దక్షిణం:** ఈ దుకాణం మరియు కె.ఆర్ లింగప్రసాద్ గారి దుకాణం మధ్య గల ఉమ్మడి గోడ, బి.సునీత మరియు వి.సరస్వతి, **పడమర:** ఎగ్జిక్యూటెంట్ ఆస్తి, **ఉత్తరం:** ఎగ్జిక్యూటెంట్ ఆస్థి మరియు పాత్‌వే స్థలం యొక్క ఆస్తి. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య 271 చ.అ.ల ప్లింత్ ఏరియా, అన్ని సులభ హక్కులతో.
రూ. 4,81,881.46 పై (నాలుగు లక్షల యనభై ఒక వేయి ఎనిమిది వందల యనభై ఒకటి మరియు నలభై ఆరు పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ.10,90,000/- **ధరావత్తు ధర రూ. 1,09,000/-**

4) **ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: శ్రీ పసుమర్తి రాజేష్,** తండ్రి: వెంకట దుర్గ సుబ్రహ్మణ్యం, **2) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త: శ్రీ పి. రాజేష్, హెచ్.నెం.బి-18,విజయనగర్,షుగర్ కాలనీ, గంగాపూర్ గ్రామం గడగ్ జిల్లా,కర్నాటక, **3) శ్రీ పసుమర్తి రాజేష్,** తండ్రి: వెంకట దుర్గ సుబ్రహ్మణ్యం, **4) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త: శ్రీ పి. రాజేష్, ఫ్లాట్ నెం.యస్-1, 2వ అంతస్తు, శ్రీ సాయి రెసిడెన్సి, యస్.బి.ఐ రోడ్డు, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామం వద్ద ఉన్న ఆర్ ఎస్.185/1ఏ మరియు 186/1ఏ లో 639 చ.గ మొత్తం విస్తీర్ణంలో 72 చ.గ అవిభక్త వాటా: తూర్పు: చిన్న సీతామహాలక్ష్మి స్థలం,దక్షిణం: పంచ్యాత్ రోడ్, పశ్చిమం: పంచ్యాత్ రోడ్, ఉత్తరం: కంటమనేని మాధవి లత స్థలము. **షెడ్యూల్-బి:** ఒక అసంపూర్తి ఫ్లాట్ ఎస్-1, "శ్రీ సాయి రెసిడెన్సీ" రెండవ అంతస్తులో 1149 చ.అ.ల ప్లిన్త్ వైశాల్యం మరియు షెడ్యూల్-ఏ లో చూపిన స్థలంలో నిర్మించబడిన 191 చ.అ సాధారణ ప్రాంతం: తూర్పు: ఓపెన్ టూ స్కై, తదుపరి ఫ్లాట్ ఎస్-2 దక్షిణం: ఓపెన్ టూ స్కై, పశ్చిమం: ఓపెన్ టూ స్కై, ఉత్తరం: సాధారణ కారిడార్ మరియు ఓపెన్ టూ స్కై.
రూ. 19,80,992.36 పై (పంతొమ్మిది లక్షల యనభై వేల తొమ్మిది వందల తొంబై రెండు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ.15,84,000/- **ధరావత్తు ధర రూ. 1,58,400/-**

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ **www.unionbankofindia.co.in and https://www.ebkray.in** నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి / ఛీఫ్ మేనేజర్, శ్రీమతి మనీషా ఠాకూర్ గారిని సంప్రదించగలరు,ఆస్తి వివరములు మరియు పరిశీలన కోసం **ఫోన్ నెం. 9326716091 (యమ్), బ్రాంచ్ మెయిల్ ఐడి: ubin0816094@unionbankofindia.bank** నందు సంప్రదించగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ఇ-నోటీసు

ప్రకటన పైన తెలిపిన లోనుకు సంబందించిన ఋణగ్రహీత(ల)కు మరియు హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద, పైన తెలిపిన తేదిన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటన కూడా పరిగణించవలెను.

తేది : **19-12-2024**
ప్రదేశం : **విజయవాడ**

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ బ్రాంచ్

అమిత్ షా వ్యాఖ్యలపై నిరసనలు



గుడివాడలో...


చల్లపల్లిలో..

ప్రజాశక్తి - గుడివాడ : అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు సమరం, ప్రముఖ న్యాయవాది వీర బత్తిన సుధాకర్‌లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వెంటనే అమిత్‌షాని తొలగించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి, ఐద్వా కార్యదర్శి పి రజిని, బి అరుణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు ఆర్ కొండ, రిటైర్డ్ ఎంప్లాయిస్ సుబ్బారావు, సాంబశివరావు, సాహితీ స్రవంతి కన్వీనర్ ఎల్ సురేంద్ర, అవిరినేని వెంకటేశ్వరరావు, ఏ విజయ్ కుమార్, కోరుమిల్లి వెంకటేశ్వరరావు, ప్రకాష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నిరసన తెలిపారు. భారత రాజ్యాంగాన్ని అనువాదుల నుండి కాపాడుకుందాం అమిత్ షా వేకిల్ వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేశారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక మండల నాయకులు బి.వి శ్రీనివాసరావు, వారా పాపారావు, నాయకులు కళ్ళేవరపు రంగారావు, దారం నిరంజన్ రావు, ఎలక్ట్రిషన్ వర్కర్స్ నాయకులు ఎల్ల రాజు, ఆటో యూనియన్ నాయకులు పోలగానే శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** కేంద్ర హోంమంత్రి అమీషాను వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మండల సిపిఎం, దళిత నాయకుల ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పై అహంకార పూరిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా పై చర్యలు తీసుకోవాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. తొలుతగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండల సిపిఎం కార్యదర్శి యద్దనపూడి మధు, సిపిఎం మండల కమిటీ సభ్యులు బండారు కోటేశ్వరరావు, బల్ల వెంకటేశ్వరరావు, కె. బాబురావు, నాయకులు నంద్యాల ప్రభు, కలపాల దానయ్య, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, అంబేద్కర్ అభిమాన సంఘం నాయకులు దాసిబసవ రాజు,, మాతంగి నరసింహారావు,, మాతంగి రత్నకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : రాష్ట్రీయ బాల స్వస్థ్య (ఆర్బీఎస్కే) చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్‌లో భాగంగా మచిలీపట్నం లోని గిలకలదిండి ఎస్ఎస్ఎన్‌జిపి ప్రాథమికోన్నత పాఠశాల, సర్కార్ తోటలోని ప్రాథమిక పాఠశాలల్లో శనివారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోపాలు గల పిల్లలను ఇతర వైద్య పరీక్షల నిమిత్తం ఆర్బీఎస్కేకి సిఫార్సు చేశారు .రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో అందించు వైద్య సేవల గురించి విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కే వైద్యాధికారులు డా.శ్వేత, డా. శ్రీజ, గిలకలదిండి యూ పీ హెచ్ సి వైద్యాధికారి డా. పరమేశ్వరి, ఇతర ఆర్బీఎస్కే వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి సాయం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : కిడ్నీ, లివర్ సమస్యతో బాధ పడుతున్న తమ పాపను ఆదుకోవాలని పాప దంపతులు రెవెన్యూ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు శుక్రవారం విజ్ఞప్తి చేయగా కలెక్టర్ డికె బాలాజీ పాప వైద్యానికి ప్రభుత్వం తరపున సాయం అందించారు. వివరాల్లోకి వెళితే పెనమలూరు మండలం గోసాల పంచాయతీ పరిధి వైకుంఠపురం గ్రామానికి చెందిన గొట్టుపల్లి నాగరాజు, రాజేశ్వరి దంపతులకు 3 సంవత్సరాల వయస్సు గల కుమార్తె తనయ కిడ్నీ, లివర్ సంబంధిత తీవ్ర జెనెటిక్ అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా, శుక్రవారం ఈడుపుగల్లులో జరిగిన రెవెన్యూ సదస్సు సమావేశంలో ఈ దంపతులు ముఖ్యమంత్రిని కలిసి తమ పాపను ఆదుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి హామీ అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ డికే బాలాజీ శనివారం కలెక్టరేట్లో పాప వైద్యం కోసం రు.2 లక్షల రూపాయల చెక్ పాప తల్లిదండ్రులకు అందజేశారు.

అదృశ్యమైన చిన్నారి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల లంకమ్మ మాన్యం వద్ద కాలువ గట్టుపై నివసిస్తున్న ఆవుల దివ్య అనే మూడేళ్ల చిన్నారి అదృశ్యం కాగా ఇప్పటివరకు ఆ బాలిక ఆచూకీ లభించకపోవడంతో ఆ కుటుంబాన్ని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవ గోవర్ధన్ ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. శనివారం ఆ కుటుంబ వద్దకు వెళ్లి బాలిక తల్లిదండ్రులను పరామర్శించి ప్రభుత్వం పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించి బాలిక ఆచూకీ త్వరితగతిన కనుగొనాలని కోరారు. బాలిక అదృశ్యమై వారం రోజులు అవుతున్న ఇప్పటివరకు ఎటువంటి ఆచూకీ లభించకపోవడం విచారకరమన్నారు.


లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి : లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి విఆర్ కె నగర్ ఆధ్వర్యంలో నర్రా రమాదేవి సాయిబాబు లయన్స్ మల్టీ పర్పస్ సర్వీస్ సెంటర్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో నేత్ర వైద్యులు డాక్టర్ వెంకటరావు 45 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి 13 రోగులను ఐటిల్ ఆపరేషన్‌కు ఎంపిక చేసి గూడూరులోని సాయి నేత్రాలయంకు ఆపరేషన్ నిమిత్తం తరలించారు. రాయపాటి రాధాకృష్ణ శిబిర నిర్వహణకు ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో రాయపాటి రాధాకృష్ణ, కార్యదర్శి కస్తూరి వెంకట వరప్రసాద్, లయన్స్ జిల్లా 316 అదనపు కార్యదర్శి నర్రా సాయిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు తగిరిశ సాంబశివరావు, ఉప్పల సాంబశివరావు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

ప్రజాశక్తి-బంటుమిల్లి : గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని కొమ్మారెడ్డి పాఠశాలలో శనివారం గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో ఉపయోగపడే మ్యాథ్స్ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులలో 53 ప్రాజెక్టులకు బెస్ట్ ప్రాజెక్టుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గణిత దినోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని అంగలూరు బాలికల పాఠశాలలో శనివారం నిర్వహిం చారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు వినిగళ్ళ నాగేశ్వరరావు ఆర్థిక వితరణకు స్టీల్ బాక్సులు బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్, ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కోదూరు :** కోడూరులోని రవితేజ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో మ్యాథ్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి-2 విశ్వనాథపల్లి శ్రీనివాసరావు తొలుత శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూల మాల వేసినివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన పలు గణిత నమూనాలను పరిశీలించారు. ఈ


బంటుమిల్లి మండలం కొమ్మారెడ్డి పాఠశాలలో ప్రదర్శనలు

సందర్భంగా గణిత ఉపాధ్యా యులను ఘనంగా సత్కరించారు. రవితేజ స్కూల్ డైరెక్టర్ వల్లభనేని వరప్రసాద్ , రవితేజ స్కూల్ ప్రిన్సిపల్ కొరివి అనిల్ కుమార్, శ్రీ కోట రాఘవయ్య విద్యా సంస్థల కరస్పాండెంట్ కోట వెంకటేశ్వరరావు, గౌరవ సలహాదారులు కోట వెంకట సుబ్బారావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** గణిత శాస్త్ర విభాగాధిపతి ముత్యాల వెంకటేశ్వర ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమారాణి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మెమరీ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్ అంకారావు, డి రత్నకుమారి, గణిత శాస్త్రం అధ్యాపకులు ముత్యాల వెంకటేశ్వరరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు పనులు పరిశీలన


ప్రజాశక్తి-గన్నవరం : సిమెంట్ రోడ్డును క్వాలిటీగా నిర్మించాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. శనివారం గన్నవరం వీనస్ కాంప్లెక్స్ వద్ద రూ. 18 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిమెంట్ రోడ్డు వేయడం వల్ల పది కాలాలు రోడ్డు పదిలంగా ఉంటుందని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. స్థానికులు కూడా పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఎక్కడైనా సమస్య అనిపిస్తే తనకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య పంచాయతీరాజ్ ఏఈ దాస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, విద్యుత్ శాఖ ఏఈ రాజు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ ధ్యాన్య దినోత్సవం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ధ్యానం సర్వార్థ సాధనమని ధ్యానం వల్ల ఆధ్యాత్మిక ప్రయోజనాలతో పాటు అనేక రకాల ప్రయోజనాలు కలుగుతాయని ప్రముఖ యోగా గురువు కృష్ణ అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం పురస్కరించుకుని స్థానిక సాత్విక్ యోగా శిక్షణ కేంద్రంలో సభ్యులకు శనివారం ధ్యానం చేయించి అందువల్ల కలిగే ప్రయోజనాలు సవివరంగా తెలిచేశారు. ధ్యానంతో అంతర్గతమైన, బాహ్యపరమైన ఎదుగుదల కలుగుతుందన్నారు. శిక్షణ కేంద్రం చైర్మన్ కుటుంబరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్, మహీదర్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి మోపిదేవి : రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి రైతు సదస్సులను వేదికగా ఉపయోగించుకోవాలని మోపిదేవి తాసిల్దార్ మేడపాటి శ్రీవిద్య పేర్కొన్నారు. శనివారం రావి వారి పాలెం లో జరిగిన రైతు సదస్సులో ఆమె పాల్గొని రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈవోపీఆర్డి కమ్మిలి త్రిపుర సుందరి, మోపిదేవి సర్పంచి నందిగామ మేరీ రాణి, మోపిదేవి సెక్రటరీ మల్లేశ్వరరావు, పెదప్రోలు కార్యదర్శి కే రామ కటేశ్వరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన :** మండల పరిధిలోని కొంకేపూడిలో రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుంకెపూడి, ఈడుముడి గ్రామాల రైతుల నుంచి 16 దరఖాస్తులు వచ్చాయి. ఇన్చార్జి తాసిల్దార్ కూనపురెడ్డి అనిల్ కుమార్, వీఆర్వోలు ఎండి మౌలాలి, భద్రరావు, రామదాసు, రహీం, శివ పార్వతి లతోపాటు పలు గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి గూడూరు :** గూడూరు మండలంలో తహశీల్దార్ డి రాజలక్ష్మి అధ్యక్షతన శనివారం కొకనారాయణపాలెం, నారికేడాల పాలెంలలో సదస్సులు నిర్వహించారు.ఈ సదస్సు లో గూడూరు డిసి చైర్మన్ పోతన స్వామి పాల్గొని మాట్లాడుతూ భూములకు సంబంధించిన వివిధ రకాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండి అంజలి, నీటి సంఘం అధ్యక్షులు దాసరి ఉమా సాయి రాం, చోడగం భిక్షలరావు,ఎన్ ఏ బేగ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సి ఓ డాక్టర్ ఆర్ సి ఆనంద్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని పంచాయతీ వద్దశనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మూడు అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత,దేవాదాయ శాఖధికార్సు, గ్రామపంచాయతీ సర్పంచ్ యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని శేరీదగ్గుమిల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును శనివారం నిర్వహించారు. గ్రామంలో ఉన్న భూ సమస్యల పరిష్కరించుకోవాలని గ్రామ సర్పంచ్ జున్ను లక్ష్మీరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, ఆర్ ఐ శివకుమార్, వీఆర్వో పాల్గొన్నారు.**ప్రజాశక్తి-ఉంగుటూరు :** గత ఆరు దశాబ్దాలుగా రమణమూర్తి సాగుచేసుకుంటున్న డొంక పోరంబోకు భూమిలో ఆయన్నే కొనసాగించాలని మండలంలోని వెన్నూతల గ్రామ రెవెన్యూ సదస్సులో పలువురు అధికారులను కోరారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లాకుల వెంకట రామ్మోహనరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో తహశీల్దార్ జాలాది విమలా కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు 60 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రమణమూర్తినే డొంక పోరంబోకు భూమిలో కొనసాగించాలన్నారు. అనంతరం వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆ భూమికి మరెవరికీ ఇవ్వడానికి అనుమతులు ఇవ్వబోమని, రమణ మూర్తి యదావిధిగా సాగు చేసుకోవచ్చు అని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి వి లక్ష్మణస్వామి, గ్రామ ఉప సర్పంచ్ పాటూరి సీతారాములు, నల్ల పోలీస్ అనే లక్ష్మణరావు, సాంబిరెడ్డి మురళీకృష్ణ, షేక్ గాలిబ్ పాల్గొన్నారు.


ఉంగుటూరు మండలంలో వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

దుర్గమ్మను దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మను సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వీరికి ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఇఒ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

మంత్రి కొల్లు సోదరుడికి నివాళి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు వెంకటరమణ ఇటీవల స్వర్గస్తులయ్యారు. శనివారం మచిలీ పట్నంలోని వారి స్వగృహంలో నిర్వహించిన దశదినకర్మ (పెద్ద కర్మ) కార్యక్రమంలో వెంకటరమణ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఆర్‌టిసి చైర్మన్, టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణ, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, టిడిపి నేతలు కమ్మిలి విఠల్ రావు, కొనకళ్ళ బల్లయ్యతో పాటు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ పాల్గొన్నారు.

ప్రోత్సాహంతో ప్రతిభకు మరింత పదును

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అధ్యాపకులు విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉండే కళలు, సజనాత్మక శక్తుల్ని ప్రోత్సహించినప్పుడు వారి ప్రతిభ మరింతగా పెరుగుతుందని కెబిఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ తూనుకుంట్ల శ్రీనివాసు అన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం జాతీయస్థాయిలో నిర్వహించిన రిపబ్లిక్ డే ఇన్విటేషన్ కార్డు డిజైన్ కాంపిటీషన్‌లో రెండవ బహుమతి సాధించిన బి.కాం (కంప్యూటర్స్) విద్యార్థి అమత్ షలీమ్ జోష్ అభినందన సభ శనివారం కళాశాల కమిటీ కార్యాలయంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాసు మాట్లాడుతూ ఈ పోటీకి దేశవ్యాప్తంగా 859 ఎంట్రీలు వచ్చాయని, అందులో తమ విద్యార్థి రెండో స్థానంలో నిలిచారన్నారు. దిల్లీలో జరిగే రిపబ్లిక్ డే వేడుకల్లో రూ.10 వేల బహుమతి తమ విద్యార్థికి అందజేస్తారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కష్ణవేణి మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని తమ విద్యార్థి సజనాత్మకంగా రూపొందించిన ఆహ్వాన పత్రం ప్రముఖుల ప్రశంసలు అందుకుందన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేశ్ పాల్గొన్నారు.

ట్రూ అప్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ బిల్లులు దహనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో శనివారం సిపిఎం జగ్గయ్యపేట మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ కరెంటు బిల్లును దహనం చేశారు.



ఈ సందర్భంగా పెంచిన ట్రూ అప్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణ, మండల కార్యదర్శి ఎస్.నాగమణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు వేయమని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని ఇప్పుడు ప్రజలపై కరెంటు ఛార్జీలతో భారాలు మోపటం దారు ణమన్నారు. సిపిఎం నాయకులు కోటా కృష్ణ, కాకనబోయిన లింగారావు, రవికుమార్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

లక్ష్మీపురం పాఠశాలలో గణిత దినోత్సవం

ప్రజాశక్తి - తిరువూరు : జాతీయ గణిత దినోత్సవ వేడుకలను మండలంలోని లక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రామా నుజన్ జీవిత విశేషాలను, గణితంలో ఆయన కృషిని ప్రధానోపాధ్యాయులు ఎం.హరికృష్ణ విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలోని గణిత బోధనాభ్యాసన సామగ్రిని ప్రదర్శించారు. విద్యార్థులకు గణితం పై క్విజ్‌ను నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎ.సుజాత కుమారి, డి.పద్మలత, లక్ష్మీ శ్యామల తదితరులు పాల్గొన్నారు. నాగార్జున ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని నిర్వహించి రామానుజానికి ఘన నివాళులర్పించారు. గణిత ప్రతిభా పరీక్షలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసినట్లు ప్రిన్సిపాల్ కె.నరసింహారావు తెలిపారు.

పలుచోట్ల జగన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం పలుచోట్ల ఘనంగా జరిగాయి. విజయవాడలో మూడు నియోజకవర్గాలకు చెందిన ఇన్‌చార్జీలు, కన్వీనర్లు, డివిజన్ ఇన్‌చార్జీలు, ఆపార్టీ శ్రేణులు వారి వారి పార్టీ కార్యాలయాల్లో కేక్‌లు కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆ పార్టీ సెంట్రల్ నియోజకవర్గం సమన్వయకర్త విష్ణు, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, పలువురు కార్పొరేటర్లు, ద్వితీయ శ్రేణి నాయకులు సింగ్‌నగర్ ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో ఘనంగా మాజీ సిఎం జన్మదిన వేడుకలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు బారీ కేక్ కట్ చేసి, తమ నాయకుడు జగన్మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. మల్లాది వెంకటసుబ్బమ్మ-బాలత్రిపుర సుందరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10 మంది పేదలకు విష్ణు తోపుడు బండ్లు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. తూర్పునియోజకవర్గంలోని రామలింగేశ్వర్‌నగర్ 15వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, మాజీ మేయర్ ఆళ్ల చల్లారావు నేతృత్వంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కృష్ణలంక 22వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి నేతృత్వంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, స్థానిక ఆపార్టీ నాయకులు జగన్ జన్మదినంను పురస్కరించుకొని భారీ కేక్‌ను కట్ చేసి, చిన్నారులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఇదే సందర్భంలో మాజీ సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి అవినాష్‌తో పాటు డిప్యూటీ మేయర్, స్థానిక కార్పొరేటర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, సీనియర్ కార్పొరేటర్ బండినాగేంద్రపుణ్యశీల, ఆపార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు వారి వారి డివిజన్లలో జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. **వన్‌టౌన్ :** వైసిపి జిల్లా నాయకుల ఆధ్వర్యంలో విజయవాడ పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద గల వైఎస్‌ఆర్ పార్క్‌లో జగన్ పుట్టినరోజు వేడుకలు శనివారం నిర్వహించారు. మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇన్‌ఛార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. **రెడ్డిగూడెం :** ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, రెడ్డిగూడెం ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ద్వారా నిరుపేదలైన 100 మంది వృద్ధులకు దుప్పట్లు, చీరలు అందజేశారు. ఉయ్యూరు భరత్ కుమార్ రెడ్డి ద్వారా సర్పంచ్ మల్లాది రాణి అన్నసంతర్పణ చేశారు. **తిరువూరు :** వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఫ్యాక్టరీ సెంటర్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు అందజేశారు. **వత్సవాయి :** మండలంలోని చిట్యాల, మక్క పేట, వత్సవాయి, భీమవరం, తదితర గ్రామాల్లో జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. **వీరులపాడు :** జుజ్జూరులో వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కేక్ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, గ్రామ సర్పంచి కోటి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు నాగులు మీరాతో కలిసి కట్ చేశారు. అనంతరం అన్నదానం



22వ డివిజన్‌లో పాల్గొన్న దేవినేని అవినాష్, (కింద చిత్రం) మల్లాది విష్ణు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



నిర్వహించారు. **విస్సన్నపేట :** మండల కేంద్రంలో స్థానిక కొండూరు రోడ్డులో వైస్సార్ విగ్రహం దగ్గర వేడుకలను పట్టణ పార్టీ అధ్యక్షుడు నెక్కళపు వెంకట కుటుంబరావు అధ్యక్షతన నిర్వహించారు. మొదటగా వైఎస్‌ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. స్థానిక సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్లు పంపిణీ చేశారు. **జి.కొండూరు :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జి.కొండూరులో ఘనంగా జరిగాయి. వైసిపి రాష్ట్ర కార్యదర్శి వేములకొండ తిరుపతిరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జోగి రమేష్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : ప్రేమ, దయ, శాంతికి యేసు క్రీస్తు మార్గదర్శి, ఆయన మార్గంలో నడిచి ఎదుటివారిని ప్రేమించాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో కృష్ణ వెన్నెలా మహిళా సైసొటీ (కెవిఎంఎస్)లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. తంగిరాల సౌమ్య స్థానిక నేతలతో కలిసి పేదలకు కొత్త బట్టలు, బెడ్ షీట్స్‌తో పాటు న్యూట్రీషియన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఘనంగా చేసుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు. సర్వ మానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ దేవుని ప్రార్థిస్తున్నానని అని తెలిపారు. క్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ పీడీ



షీమా, కష్ణ వెన్నెలా మహిళా సైసొటీ (కేవీఎంఎస్) , ఎమ్మెల్యే తోపాటు బుజ్జి , ఐ సి టి సి కౌన్సిలర్ సుమన్ , 11 వార్డ్ ఇంచార్జ్ శీను , లాయర్ రాజు ,యూత్ ప్రెసిడెంట్ గాంధీ లు న్యూట్రిషన్ , చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ షిబా ,ప్రాజెక్టు సిబ్బంది , సభ్యులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఆంజనేయులు, తదితరులు

క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం విజయవాడ కృష్ణా మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని ఫాదర్ జేసు దాసు, సిస్టర్ కీర్తీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ పాడి రైతులకు, వినియోగదారులకు, సమితి సిబ్బందికి క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , సమితి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అధ్యక్ష ఉపాధ్యక్షులకు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని బూదవాడ నీటి సంఘం చైర్మన్‌గా ఎన్నికైన ధారవత్ బాల్యానాయక్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభానును మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయభాను ఎన్ఎస్‌పి డిసి1 బూదవాడ నీటి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన జనసేన మండల నాయకుడు బాల్య నాయక్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూదవాడ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో సామినేనిని కలిసిన నాయక్

వత్సవాయి : పోలంపల్లి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడుగా, గుమ్మడిదుర్రు గ్రామ నీటి సంఘం అధ్యక్షులు పొన్నం బాలాజీ, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పల్లగిరి నీటి సంఘం అధ్యక్షులు చిట్టూరి మల్లేశ్వరరావును జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) అభినందించారు. ఈ కార్యక్రమంలో వేగినేటి గోపాలకష్ణమూర్తి, తోట నాగమల్లేశ్వరరావు, యార్లగడ్డ విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌సిఎం చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ఆర్‌సిఎం పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎల్.చిట్టిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు అని తెలిపారు. ఏసుక్రీస్తు వార్తలు విన్నవారు ఈ సమాజానికి ప్రేమ, జాలి, దయ గుణాలు కలిగి ఉంటారని, అందరికీ మంచి జరగాలని కోరుకుంటారని అన్నారు. క్రీస్తును ప్రేమించేవారు సమాజాన్ని కూడా ప్రేమిస్తారని తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు ఆటలు, డాన్స్ కార్యక్రమాలు నిర్వహించి వచ్చిన తల్లిదండ్రులకు స్వీట్స్, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్, ప్రిన్సి పాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయం కల్పించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట మున్సిపల్ పరిధిలోని రోడ్లకు ఇరువైపులా ఉన్న నిరుపేద, పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన బడ్డీకొట్లు, షాపులను పెట్టుకొని ఎన్నో ఏళ్లుగా జీవనోపాధి పొందుతున్న వారిని బట్టి కొట్టను మున్సిపల్ అధికారులు తొలగించారు. దీనితో వారికి జీవనోపాధి లేక రోడ్డున పడ్డారని సిపిఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బడ్డీకొట్లు షాపులు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలను కోరుతూ సిపిఎం నాయకులతో కలిసి శనివారం మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్, ఇన్చార్జి మున్సిపల్ మేనేజరు తాజుద్దీన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వ్యాపారాన్ని నమ్ముకుని జీవిస్తున్నారని ఒక్కసారిగా వారు షాపులు కోల్పోవడంతో బజారున పడ్డారన్నారు. తక్షణమే షాపులు కోల్పోయిన వారికి



ప్రత్యామ్నాయ స్థలం చూపించి వ్యాపారం చేసుకునేలా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా కృష్ణ, కాకనబోయిన లింగారావు, కోట రవికుమార్, కాకనబోయిన వెంకటేశ్వరరావు, దంతాల నరేంద్ర, షేక్ గౌస్ మియా, ఎస్.రామనాథం, కె.శ్రీనివాసరావు, దాసరి నాగేశ్వరరావు, జె వెంకటరావు పాల్గొన్నారు.

27న అవనిగడ్డలో జాబ్‌మేళా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ జిల్లా ఉపాధి కల్పన శాఖ, డిఆర్‌డిఎ - సీడాప్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అవనిగడ్డ సంయుక్త అద్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈనెల .27.న అవనిగడ్డ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి పి.నరేష్ కుమార్, అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. ఉమారాణి సంయుక్తంగా తెలిపారు. ఈ జాబ్ మేళాలో, కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఫార్మసి, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులన్నారు. ఎంపిక అయిన వారికి నెలకు సుమారు రూ.12, వేల నుండి రూ.29,వేల వరకు పని అనుభవాన్ని బట్టి వేతనం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 79955 34572, 6300618985, 9988853335, 8712655686 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.



క్రీడా సౌకర్యాలు పెంచుతాం

- కెయు ఉపకులపతి ఆర్. శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వ విద్యాలయం లో క్రీడా సౌకర్యాలు పెంచడానికి చర్యలు చేపట్టామని ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఫిట్ ఇండియా వారోత్సవాల పురస్కరించుకుని విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన నాక్ బందం పర్యటన నేపథ్యంలో విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పలు క్రీడా పరికరాలు ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్ లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నేటి పరిస్థితుల్లో విద్యార్థులు శారీరిక శ్రమ చేయడం అవసరమన్నారు. రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ అంతర్ విశ్వవిద్యాలయ స్థాయిలో కష్ణా విశ్వవిద్యాలయం ప్రత్యేకత నిలుపుకుంటూ వస్తోంద న్నారు. ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్‌బాబు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు

- డిఎంహెచ్ఓ డాక్టర్ జి. గీతాబాయి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, దీనిని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి. గీతాబాయి హెచ్చరించారు. శనివారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఛాంబర్ లో డిఎం అండ్ హెచ్ ఓ అధ్యక్షతన పిసిపిఎన్డిటి చట్టంపై జిల్లాస్థాయి సలహా సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై మాత్రమే కాకుండా అడిగినవారు ,ప్రోత్సహించిన వారిపై సైతం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలన్నీ తప్పనిసరిగా నమోదు చేసుకొని ప్రతి ఐదు సంవత్సరములకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాల్సిందిగా సూచించారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో ధరల పట్టిక, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో తనిఖీ టీములను ఏర్పాటు చేసి వారి ద్వారా తనిఖీలు నిర్వహించి చట్టాన్ని అతిక్రమించిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. జనాభాలో స్త్రీ పురుష లింగ నిష్పత్తులలో వ్యత్యాసం లేకుండా ప్రజల్లో క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు.ప్రస్తుతం జిల్లాలో రిజిస్ట్రేషన్ కలిగిన స్కానింగ్ కేంద్రాలు మొత్తం 85 ఉండగా, వాటిలో 11 ప్రభుత్వ, 74 ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో వైద్యులు రోజా, హారిక, వినీల్, వై వి డి మహేష్, జీవి భారతి, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కే సుశీల, ఎన్ ధర్మతేజ, పి వెంకటేశ్వరరావు, లీగల్ కన్సల్టెంట్ పి మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ డాక్టర్ జి గీతాబాయి

మాదకద్రవ్యాలను అరికట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో గంజాయి, డ్రగ్స్ ఆనవాళ్లు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలను చైతన్యపరచి డ్రగ్స్ వాడకాన్ని నిరోధించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావుతో కలిసి మాదకద్రవ్యాల అనార్థలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల వద్ద మాదకద్రవ్యాలపై గట్టి నిఘా ఉంచాలన్నారు. విద్యార్థులు ఎవరైనా మాదకద్రవ్యాలు సేవిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే వారి తల్లిదండ్రులతో మాట్లాడి మాదకద్రవ్యాల విక్రయ మూలాలను గుర్తించేందుకు గట్టి ప్రయత్నం చేయాలన్నారు. దీనికోసం ముందుగా ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి అట్టి విద్యార్థులను గుర్తించాలని సూచించారు. అదేవిధంగా గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా రైతులతో మాట్లాడి ఎవరైనా గంజాయి సాగు చేస్తున్నట్లు తెలిస్తే గనక తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై విస్తత అవగాహన పరిచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మచిలీపట్నంలో ఉన్న రిహాబిలిటేషన్ సెంటర్లపై ప్రత్యేక దష్టి పెట్టాలని, ఇప్పటికే మాదకద్రవ్యాలను సేవించి చికిత్స పొందుతున్న వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని సాధారణ స్థితికి తీసుకొచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో గుడివాడ ఆర్డిఓ జి సుబ్రహ్మణ్యం, డిఎంఅండ్‌హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, వ్యవసాయ, సాంఘిక సంక్షేమం తదితర శాఖలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

కెవికెను సందర్శించిన వ్యవసాయ సంచాలకులు

ప్రజాశక్తి-ఘంటసాల : ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రాన్ని వ్యవసాయ విస్తరణ సంచాలకులు డా.జి. శివనారాయణ శనివారం సందర్శించారు. కేవికేలో జరిగే అంశాలు, శాస్త్రవేత్తల పని తీరు, కార్యాచరణ ప్రణాళికను, ఇతర విస్తరణ కార్యక్రమములు, రైతులకు అందిస్తున్న సేవలను కేవికే అభివద్ధికి పై చర్చించారు. రైతాంగం అభివద్ధి కొరకు నిరంతరం కషి చేయాలని సమయానుకూలంగా ఏ విధంగా రైతులకు అవగాహన కల్పించొచ్చు అనే అంశాల గురించి సూచించారు. ఇచ్చిన సూచనలను పాటించి కేవికే ను ప్రగతి పథం లో నడిపిస్తాము అని కేవికే సమన్వయ కర్త డా. డి. సుధా రాణి అన్నారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు, బోధనేతర మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'విద్యాలయ' విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల తమిళనాడులో జరిగిన 62వ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో విద్యాలయ విద్యార్థిని కారుణ్యశ్రీ కాంస్య పతకం సాధించినట్లు విద్యాలయ డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రాజేంద్రనగర్‌లోని విద్యాలయ పాఠశాలలో కారుణ్యశ్రీని అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన 62వ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో క్యాడెట్ 9బ11 విభాగంలో విద్యాలయ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని కాకి కారుణ్యశ్రీ కాంస్య పతకం, మిక్స్ క్యాడెట్ విభాగంలో రజిత పతకం సాధించారన్నారు. విద్యాలయ మరో విద్యార్థిని పెద్దమల్లు బోణిక మనోజ్ఞ బంగారు పతకం సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ రాజా, విద్యార్థిల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.





విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ శివనాథ్

'విభావ' పోటీల్లో ఎజిఅండ్‌ఎస్‌జిఎస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి ఉయ్యూరు : విజయవాడ పీబీ సిద్దార్థ కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ నిర్వహించిన విభావ-2024 పోటీల్లో ఏజి అండ్ ఎస్‌జి సిద్దార్థ కళాశాల ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విభావ-2024 రాష్ట్రస్థాయి పీజీ కంప్యూటర్ సైన్స్ వి ద్యార్థుల టెక్నో, కల్చరల్ విద్యార్థుల సమావేశంలో 39 మంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టెక్నోక్విజ్, పేపర్ ప్రజంటేషన్, కోడింగ్ అండ్ డీకోడింగ్, మిస్టర్ అండ్ మిస్ విభావ తదితర కార్యక్రమాల్లో పాల్గొనగా పి.సుమ ద్వితీయస్థానం కె.గాయత్రి తతీయస్థానం సాధించారు. ఈసందర్భంగా శనివారం కళాశాలలో ఏర్పా టుచేసిన కార్యక్రమంలో విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శివనాథ్, ప్రత్యేక అధికారి కె.సత్యనా రాయణ, కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి సీహెచ్ అనిల్ కుమార్, అధ్యాపకులు ఎస్.ప్రభావతి, జి.కాత్యాయిని, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ గిరిప్రసాద్ అభి నందించారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దారపురెడ్డి భాస్కరరావును స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, శ్రీదేవి దంపతులు అప్పన్న వీడు జెయంజె జూనియర్ కళాశాలలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, మాజీ గన్నవరం శాసనసభ్యులు దాసరి వెంకట బాలవర్ధన్ రావు, వేలేరు బాపులపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కొమ్మ విజయ్, టీవీ నాగేశ్వరరావు లు, అరుణా చారిటబుల్ ట్రస్ట్ అధినేత చలమలశెట్టి రమేష్ బాబు హాజరయ్యారు. జెయంజే కళాశాల ప్రిన్సిపాల్ అంతోనమ్మ విద్యార్థులకు స్రవంతి చారిట బుల్ ట్రస్ట్ సేవలను వివరించారు. స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్, రవి, గొల్లనపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కేఎస్ జగదీశ్వరరావు పాల్గొన్నారు

విద్యార్థునులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఏ విధమైన హామీ లేకుండా ఏడు లక్షల 50 వేల రూపాయలు వరకు రుణాలను మంజూరు చేస్తున్నట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ మనీష్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మచిలీపట్నం లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 75 వేల రూపాయలు ఖరీదు చేసే పది సైకిళ్లు ఉచితంగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీజీఎం మనీష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఉందన్నారు. అమరావతి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఏ విధమైన నగదు లేకుండా జీరో బ్యాలెన్స్‌తో ఖాతాలు ప్రారంభించామన్నారు. మచిలీపట్నం ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ సరిపల్లి సుబ్రమణ్యం, కష్ణాజిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పి.బి సాల్మన్ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ బి సుందర లక్ష్మి, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి లంకి శెట్టి హరినాథ్ బాబు, సురేష్ పాల్గొన్నారు.



సైకిళ్లు పంపిణీ చేసిన ఎస్‌బిఐ అధికారులు

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లయన్ కొల్లి రాజేష్ ఆర్థిక వితరణతో, లయన్స్ క్లబ్ అఫ్ గుడివాడ బొమ్ములూరు కంటి ఆసుపత్రి వారు 22 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 9 మందికి కంటి శుక్లాల ఆపరేషన్ అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, క్లబ్ సభ్యులు జంగం మోహనరావు, వల్లభనేని రవీంద్ర, సూరపనేని పరంధామయ్య, కోలా రాధా కష్ణారావు, పెంటపాటి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభాకర్ క్లినిక్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎస్ఐ బి.రాజు ప్రారంభించారు. ప్రముఖ వైద్యులు లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు డాక్టర్ పుల్లగూర ప్రభాకరరావు పర్యవేక్షణలో విజయవాడ ఆంధ్ర హాస్పటల్ సిబ్బంది 80 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆంధ్ర హాస్పటల్ వైద్యులు అచ్యుతరావు సిబ్బందితో కలిసి, బిపి, షుగర్, ఊపిరితిత్తులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. నిర్వాహకులను ఎస్ఐ అబినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పెద్దినీడి కోటేశ్వరరావు, సూదుల సౌమశేఖరరావు, వెంకటప్పయ్య, కోనేటి శ్రీను, సానె రామ్మోహన్ రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఎపి ఎన్‌జిఒ జనరల్ సెక్రెటరీగా విద్యాసాగర్‌ను బలపరచాలి'

ప్రజాశక్తి కంచికచర్ల : ఏపీ ఎన్ జీవో జనరల్ సెక్రటరీగా ఎ.విద్యాసాగర్‌ను ఎన్నుకోవాలని కోరుతూ కంచికచర్ల తాలూకా ఏపీ ఎన్ జీవో కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఎన్‌జీవో కార్యవర్గ సమావేశం తాలూకా అధ్యక్షులు ఏవి శివారెడ్డి అధ్యక్షతన స్థానిక ఎన్జీవో హోంలో శనివారం జరిగింది. రాష్ట్ర జనరల్ సెక్రటరీ పోస్ట్ ఎన్నిక ఈనెల 31న జరుగనున్న దృష్ట్యా అభ్యర్థి ఎన్నిక గురించి కంచికచర్ల కార్యవర్గం నిర్వహించారు. కంచికచర్ల తాలూకా ఉద్యోగులు అందరూ ఏకవాక్య తీర్మానం ద్వారా జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఎ.విద్యాసాగర్‌ని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొనేందుకు తీర్మానించారు. ఈ సమావేశంలో కార్యదర్శి బివి.రవి కుమార్, ఉపాధ్యక్షులు వి.వి.రెడ్డి, వై దాసు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రావు, మాజీ కార్యదర్శి ఎం బిక్షాలు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వ ర్యంలో విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని డి.ఎస్.ఎ హాల్లో రాష్ట్ర స్థాయి పురుషులు, మహిళల ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. పోటీలను రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు ప్రారంభించారు. రాష్ట్రం నలు మూలలనుండి 140 మంది క్రీడాకారులు (పురుషులు) హాజరయ్యారు. ఆదివారం మహిళల పోటీలు జరుగుతాయని రాష్ట్ర ఫెన్సింగ్ అధ్యక్ష, కార్యదర్శులు వెర్రు నాగేశ్వరరావు, జి.యస్.వి.కృష్ణ మోహన్ తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ సాధించిన క్రీడాకారులను గుర్తించి ఈ నెల 31 నుండి 3 జనవరి 2025 వరకు కేరళ లో జరిగే జాతీయ స్థాయి సీనియర్ పురుషులు మహిళలు ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్లను పంపనున్నట్లు కృష్ణమోహన్ తెలిపారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు





ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నిడమానూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మెప్మా డైరెక్టర్ నంబూరి తేజ్ భారత్ జ్యోతి ప్రజ్వలన చేసి వేదికలను ప్రారంభిం చారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలపై ఆసక్తి పెంచుకోవాలి అని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని అన్నారు. ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా చదువుకున్న విద్యా సంస్థ, గురువులు, తల్లి దండ్రులు లను మరవకూడదని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. ఎస్.భువనేశ్వరన్, ప్రో ఛైర్మన్ పరిమి నరేంద్రబాబు, డైరెక్టర్ పి.సునంద పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో తల్లి దండ్రులు పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన



సింగ్‌నగర్‌లో ఆందోళన చేస్తున్న నటరాజ్ తదితరులు

విజయవాడ : రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రి అయిన అమిషా అంబేద్కర్‌పై అహంకారపూరితమైన మాటలు మాట్లాడటాన్ని నిరసిస్తూ నగర శిఖామణి సెంటర్లో దళిత, గిరిజన, ప్రజా వర్గ సంఘాలు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అమిషాను వెంటనే తన పార్లమెంటరీ సభ్యత్వం నుంచి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, కౌలుదారు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండిమెడ క్రాంతి కుమార్, వి.సి.కె.పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గంజి రామారావు, యంఆర్ పిఎస్ నాయకురాలు యం.బుజ్జి, సిహెచ్.చంద్రలీల, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి.నటరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోటా కళ్యాణ్ తదితర ప్రజాసంఘాల వర్గ సంఘాల నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కెవిపిఎస్ విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సింగ్‌నగర్ ప్రకాష్ నగర్ సెంటర్లో నిరసన చేపట్టారు. ఈ ధర్నాకు కెవిపిఎస్ సెంట్రల్ సిటీ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా కార్యదర్శి జి.నటరాజ్ మాట్లాడుతూ అమిత్ షా హోం శాఖ మంత్రిగా కొనసాగే నైతిక అర్హత లేదని పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ సెంట్రల్ సిటీ సహాయ కార్యదర్శి జి అరుణ, స్థానిక కె.వి.పి.ఎస్ నాయకులు కె.సతీష్ కుమార్, పి.సూరిబాబు .వి మహేష్. స్థానిక కార్మికులు పాల్గొన్నారు.

బ్రిటిష్ కాలం నాటి గ్రామ చావిడి కూల్చివేత

ప్రజాశక్తి - తిరువూరు : బ్రిటిష్ ప్రభుత్వ పాలనలో నిర్మించిన రెవెన్యూ శాఖకు చెందిన తిరువూరు బస్టాండ్ సెంటర్‌లోని మెయిన్ రోడ్డుకు, రైతు బజారుకు మధ్యలో ఉన్న గ్రామ చావిడిని కొంత మంది శనివారం ఉద యం అందురు చూస్తుండగానే జేసిబితో కూల్చి వేశారు. టిడిపికి చెందిన కొంతమంది నాయకులు ఎమ్మెల్యే ఆదేశాలతో ఎంతో చరిత్ర కలిగిన గ్రామ చావిడిని కూల్చివేశారని తెలిసింది. నడి మి తిరువూరు రెవెన్యూలోని అర్ ఎస్ నెంబర్ 154/2 లోని నాలుగు సెంట్ల స్థలంలో ఉన్న ఈ చవిడిని బ్రిటీష్ పాలకులు రెవెన్యూ కార్య కలా పాలకోసం నిర్మించారు. అప్పట్లో మనసుబులు, ఆ తర్వాత కరణాలు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఈ చావిడి నుండే విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఈ చావిడి నిరుపయోగంగా ఉండటంతో చేతి వృత్తి దారులైన టైలర్లు, పూలు అమ్ముకునేవారు ఉపయోగించుకున్నారు. 2014 టీడీపి ప్రభు త్వంలో పక్కనే నిర్మించిన రైతు బజారుకు ఈ చావిడిని ఉపయోగించాలని అప్పటి నాయకులు ప్రయత్నిం చగా బెడిసి కొట్టాయి. వైసీపీ ప్రభుత్వంలో ఆపార్టీకి చెందిన ఒక నాయకుడు ఈస్థలాన్ని లీజుకు తీసుకోవాలని ప్రయ త్నం చేయగా కొంతమంది కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆగిపోయింది. దీనిపై తహశీల్దార్ లక్ష్మిని వివరణ కోరగా దీనిపై విచారణ జరుపుతున్నామని, కూల్చి వేతకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అత్యధిక విద్యుత్ ఉత్పాదనలో ఎన్‌టిటిపిఎస్ రికార్డు



నాగరాజును సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ చరిత్రలో మరో మైలురాయి దాటింది. ఒకరోజు అత్యధిక విద్యుత్ ఉత్పాదనలో ఆల్ టైం రికార్డ్ సాధించింది. ఇప్పటివరకు అత్యధికంగా 50.17 మిలియన్ యూనిట్లుగా ఉన్న రికార్డును అధిగమించి వరుసగా 18,19,20 తేదీల్లో అత్యధికంగా వరుసగా 50.47, 50.66, 51.14 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసి డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ మరొకసారి ఆల్ టైం రికార్డు నెలకొల్పింది. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన సందర్భంగా, ఎపిఎస్ఇబి ఎస్‌సి అండ్ ఎస్‌టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ బ్రాంచ్ కోశాధికారి తానికొండ మణిబాబు ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్టీటీపీఎస్ రథసారథి, చీఫ్ ఇంజనీర్ నాగరాజును పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా అభినందించారు. అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సత్య ప్రసాద్ మాట్లాడుతూ, చీఫ్ ఇంజనీర్‌గా కృష్ణపట్నం రాయలసీమ పవర్ ప్లాంట్లలో పనిచేసి, అపారమైన అనుభవాన్ని సాధించి, డాక్టర్ ఎన్‌టిటిపిఎస్‌కు కూడా రికార్డుల మీద రికార్డులు సాధించి పెడుతూ విజయ పథంలో నడిపిస్తున్న గౌరవ చీఫ్ ఇంజనీర్ నాగరాజుకు అసోసియేషన్ తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ చీఫ్ ఇంజనీర్ (జెడ్ అండ్ ఎమ్) నాగరాజు మాట్లాడుతూ ఈ ఘనత, ఈ సంస్థలో లో పనిచేస్తున్న అందరి సమిష్టి కృషి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ సూపరింటిండెంట్ ఇంజనీర్, పటేటి ప్రసాద్, డిఇలు ఈశ్వరయ్య, గోపికృష్ణ, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సత్య ప్రసాద్, పాపారావు, ఏడీఈలు గాంధీ, జ్ఞానేశ్వర్ రావు, ఏ ఈలు గీత లావణ్య, ట్రెజరర్ తానికొండ మణి బాబు, ప్రచార కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ , కార్యవర్గ సభ్యులు నాగ మల్లేష్, జాలాది నాగేశ్వరావు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న విద్యార్థులు, నాయకులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గిరిజన పాఠశాలల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో కలిసి శనివారం పాఠశాల వద్ద ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ, గత 33 రోజులుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు విజయవాడ నగరంలో ఆందోళన చేస్తున్నారని, వివిధ రూపాలలో ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి, విద్యాశాఖ మంత్రి దష్టికి ఉప ముఖ్యమంత్రిగా దష్టికి తీసుకెళ్లినా, సమస్య పరిష్కరించకపోవడం విచారకరమన్నారు. గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కనీసం కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించడంలో ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు మద్దతుగా విద్యార్థుల ఆందోళన చేపట్టారు. ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బి కౌశల్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మద్దతు తెలుపుతున్నామని, 40 రోజులుగా క్లాసులు జరగక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, పబ్లిక్ పరీక్షలు దగ్గరకు వస్తున్నాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి రవీంద్ర భారతి జాబిల్లి స్కూల్‌లో ఫాన్సీ డ్రెస్ కాంపిటేషన్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంపిటేషన్‌లో నర్సరీ, 2వ తరగతి విద్యార్థులు పాల్గొని సాంస్కృతిక, విభిన్న వేషధారణలు ప్రదర్శించారు. స్వాతంత్ర సమరయోధులు, పర్యావరణ సంరక్షణ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రవీంద్ర భారతి జాబిల్లి స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎన్నో సాంకేతిక, విజ్ఞాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగ మల్లేశ్వరి, ఎ.ఒ. చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న ఎంఎల్ఎలు బోడే, గద్దె

ఫ్లవర్ షో ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్థానిక విజయవాడలో సిద్ధార్థ హెూటల్ మేనేజ్మెంట్ కాలేజీ గ్రౌండ్లో ఈ రాష్ట్రస్థాయి ఫ్లవర్ షోని స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్రావు, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి ప్రారంభిం చారు. గరిమెళ్ళ జానకిరామయ్య ఏర్పాటు చేసిన ఈ ఫ్లవర్ షో గురించి వివరిస్తూ గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రత్యేకమైన పూల మొక్కలు, వినూత్న రకంగా పండించే గార్డెన్ పండ్ల చెట్లు, అనేకమంది రైతులతో ఏర్పాటు చేసే ఈ గార్డెన్ షో గుర్చి ప్రజలందరికీ విధేయతమే అని రాష్ట్ర ప్రజల ఆదరణ పొందిన ఈ షో ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో ఆరు రోజులు మాత్రమే ఏర్పాటు చేస్తామని కొన్ని వేల రకాలు మొక్కలు పండ్ల చెట్లు తిలకించవచ్చు కొనుగోలు చేయవచ్చని మీడియాకు తెలియజేస్తున్నామన్నారు.

వెంకటేశ్వరరావుకు డాక్టరేట్

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, పారిశ్రామిక వేత్త, టిడిపి సీనియర్ నాయకులు, లయన్ జిల్లా అంబాసిడర్ ఎన్.టి.వెంకటేశ్వరావుకు ఢిల్లీలో సోక్రటీస్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రదానం చేశారు.

రామానుజన్ జీవితం ఆదర్శం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చు అనడానికి రామానుజన్ జీవితమే నిదర్శనం అని టిడిపి మండల అధ్యక్షులు ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నాగేశ్వర రెడ్డి అన్నారు. రెడ్డిగూడెం నారాయణ హై స్కూల్లో ఎంఎన్ ఆర్ ఫౌండేషన్ యూటీఎఫ్ ఉపాధ్యాయ శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.

దేవస్థానంలో చోరీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండలం కలవర రామచంద్రపురంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో చోరీ జరిగింది. సంబంధిత ఆలయ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

2 నుంచి బ్యూటీషియన్, టైలరింగ్ శిక్షణ

విజయవాడ : మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో బ్యూటిషియన్ అండ్ టైలరింగ్ శిక్షణలకు కొత్త బ్యాచ్‌లు జనవరి 2 నుండి ప్రారంభం కానున్నాయి. ఎం.బి.వి.కెలో మహిళా శిక్షణా విభాగంలో వివిధ రకాల శిక్షణలు ఇస్తున్నాము, టైలరింగ్, బ్యూటిషి యన్, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్, మిషన్ ఎంబ్రాయిడరి లాంటి శిక్షణలను ఇచ్చి సర్టిఫి కేట్స్ ఇస్తున్నామని తెలిపారు. జనవరి 2వ తేది నుండి ప్రతిరోజు ఉదయం 10గంటల నుండి 1 గంట వరకు జరుగుతుందన్నారు. బ్యూటిషియన్ మూడు నెలలు, టైలరింగ్ నాలుగు నెలల పాటు జరిగే ఈ శిక్షణలకు అసక్తి గలవారు డిసెంబర్ 30వ తేది లోపుగా గవర్నరుపేట, ఆకులవారివీధి, రాఘవయ్య పార్క్ వద్ద గల యం.బి.వి.కె కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకో వలసిందిగా కోరారు. 7382193413, 9490098021 సంప్రదించాలన్నారు.

పలుచోట్ల జగన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి ప్రధాన సెంటర్లో వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** వైయస్సార్ పార్టీ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అందించిందని మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని మండలంలోని కృష్ణాపురం,కపిలేశ్వరపురం, వీరంకి లాకులుల్లో జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గంజాయిల సీతారామయ్య, వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, ఏనుగ మస్తాన్‌రావు, సొంటి వెంకటేశ్వరరావు, కొడాలి రాంబాబు, యార్లగడ్డ శివ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి మండలంలో వైసిపి మండల కన్వీనర్ మహేష్ ఆధ్వర్యంలో ఉచిత బ్లడ్ బ్యాంక్ నిర్వహించారు. 30 మంది వైసీపీ అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.**ప్రజాశక్తి-కంకిపాడు :** కానూరులో వైసిపి రాష్ట్ర కార్యదర్శి అన్నే చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి పాల్గొన్నారు. అనంతరం పేద ప్రజలకు దుప్పట్లు పంపిణి చేసారు.వైసిపి తాడిగడప కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని వైసిపి కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంచి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్దకు వెళ్లి వైద్యశాలలోని రోగులకు రొట్టెలు పళ్ళు అందజేశారు. జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్, దివి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

కూటమి హామీలపై గళం వినిపిస్తాం

జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక

ప్రజాశక్తి-పెడన : ప్రజలను మభ్యపెట్టి, పలు ప్రలోభాలకు ఆకర్షితులుగా చేసి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వంపై త్వరలోనే గళం వినిపిస్తామంటూ కష్ణాజిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణ పరిధిలోని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఉప్పాల రాము పార్టీ కార్యాలయంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పిచ్చుక సతీష్ బాబు, కటకం ప్రసాద్, సర్పంచులు గరికపాటి రామానాయుడు, గుడిసేవ శ్రీనివాసరావు, పరసా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** గన్నవరం మండలం అల్లాపురంలో జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ డొక్కు వెంకన్నబాబు ఏర్పాటుచేసిన కేకును ఎంపీపీ అనగాని రవి కట్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్, ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి ప్రధాన సెంటర్లో నిర్వహించిన వేడుకల్లో అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు, కృష్ణ-గుంటూరు జిల్లాల వ్యవసాయ విభాగం జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహరావులు పాల్గొని వైఎస్ఆర్ కాంగ్రెస్ చల్లపల్లి మండల పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. చల్లపల్లి జడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, హ్యూమన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు రాజులపాటి శివప్రసాద్, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండల వైసిపి పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జగన్మోహన్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కవుతరం, వడ్లమన్నాడు, అంగలూరు, విన్నకోట పలు గ్రామాల్లో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కోటప్రోలు నాగు, పడమటి సుజాత,గుదె రవి, పోస్టల్ రాజు, వెంకటేశ్వర నాయక్ పాల్గొన్నారు.



గన్నవరం మండలంలో...



కంకిపాడు మండలంలో..

ఈవీఎం గోడౌన్ తనిఖీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఈవీఎం గోడౌన్ తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శనివారం కలెక్టరేట్ సందర్శించి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, రెవెన్యూ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టరేట్ ఆవరణలో గల ఈవీఎం గోడౌన్ తనిఖీ చేశారు. గోడౌన్ వద్ద సీసీ కెమెరాలు పరిశీలించి, సీసీ కెమెరాలు సర్వేలెన్స్ రూమ్ పరిశీలించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్లు ఓపెన్ చేయించి భద్రపరిచిన ఈవీఎంలు పరిశీలించారు. గోడౌన్ లో భద్రపరిచిన ఈవీఎంలు వాటి వివరాలు జిల్లా కలెక్టర్ ఎన్నికల సీఈవోకు వివరించారు.తనిఖీ సందర్భంగా సంబంధిత రిజిస్టర్లలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సంతకాలు చేశారు. డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, వివిధ రాజకీయ పార్టీలు బిజెపి, టిడిపి, కాంగ్రెస్, సిపిఎం, బీఎస్పీ పార్టీల ప్రతినిధులు పంతం గజేంద్ర, బత్తిన దాసు, కోక ఫణిభూషణ్, కొడాలి శర్మ, బాలాజీ కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



మహిళా సమాఖ్య సంఘాలకు శిక్షణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నవ్య మండల మహిళా సమాఖ్య, గ్రామ సంఘాలను ఆదర్శ గ్రామ సంఘాలుగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నర్రా సత్యభామ అన్నారు. విజన్ బిల్డింగ్ లో భాగంగా స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజన్ బిల్డింగ్‌లో భాగంగా రాబోయే ఐదు సంవత్సరాలలో విజయం డాక్యుమెంట్, ఒక సంవత్సరం వార్షిక కార్యచరణ ప్రణాళికలు తయారుచేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ ఏసుదాసు, శ్రీదేవి, సిపిఎం సిహెచ్ మహంకాళ రావు, మిత్రాలు పాల్గొన్నారు.

పెంపుడు కోళ్లను బయటకు వదలొద్దు

ప్రజాశక్తి-మోపిదేవి : పల్లెల్లో రైతులు, గృహిణులు ఎంతో మక్కువగా పెంచుకునే పెంపుడు కోళ్లు ఇటీవల ఉన్నట్టుండి కొద్ది గంటల వ్యవధిలోనే చనిపోతున్నాయి. దీంతో రైతులు కంగారుగా దగ్గరలో ఉన్న పశువైద్యశాలకు వెళ్తున్నారు. మోపిదేవిలో ఈ సమస్య ఎదురవడంతో పశు వద్యాధికారి డాక్టర్ నందకిషోర్ కోళ్ల పెంపకం దారులకు సూచనలు చేశారు. ఇంటి పరిసరాల్లో మాత్రమే తిరిగేలా బయటకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. తల వాల్చేసే కోళ్లను పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : గంగూరులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు పక్కన గల చిల్లీస్ రెస్టారెంట్స్‌లో ప్రోపరేటర్ రాధాకృష్ణ దూర ప్రాంతాల నుండి కాలినడకన విజయవాడ కనకదుర్గ ఆలయానికి దీక్ష విరమణ కొరకు వస్తున్న భవానీ మాలధారులకు మజ్జిగ పంపిణీ చేశారు. దీక్ష విరమణలు పూర్తి అయ్యేవరకు ప్రతి రోజు మజ్జిగ పంపిణీ చేస్తామని ఆయన తెలియజేశారు.



న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల పరిషత్ కార్యాలయంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు 11 వ అదనపు సివిల్ జిల్లా జడ్జ్ జి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు .ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ ఎస్. వాసు దేవ్ సీనియర్ మహిళా న్యాయవాదులు కమలామతం, సిహెచ్ ప్రమీల, ఎమ్ లక్ష్మీ, సంధానకర్తగా సీనియర్ న్యాయవాది మహామద్ రఫీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సమాఖ్య సంఘాల నుండి మహిళలు, ఎంఎస్‌కెలు పాల్గొన్నారు. మహిళా చట్టాల గురించి మహిళలపై జరుగుతున్న అనేక అణిచివేత చర్యల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి టి విజయ, సారథి మండల తహశీల్దార్ బి. లోకరాజు, సబ్ ఇన్స్పెక్టర్ ఎన్ వి వి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉపాధి పనుల పెంపునకు చర్యలు : ఎంపిపి

ప్రజాశక్తి-పమిడిముక్కల : గ్రామాల్లో సచివాలయ నిర్మాణాలు పూర్తిచేయాలని మండల అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ అన్నారు. శనివారం పమిడిముక్కల మండల అభివద్ధి కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సమావేశానికి అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడారు. సచివాలయ నిర్మాణాలు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పని దినాలు పెంపుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో మండల అభివద్ధి అధికారి బి వెంకటేశ్వర్ రావు, వీరంకిలాగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, ఏఈ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గ్రామ సర్పంచ్ ముల్లపూడి సునీత, చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణ కుమారి, కార్యదర్శులు లక్ష్మి ప్రసాద్, తాళ్లూరు వెంకటరమణ, నాగరాజు, అశ్విని తదితరులు పాల్గొన్నారు





స్టడీ మెటీరియల్ అందిస్తున్న దృశ్యం

స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయం : ఎస్ఐ

ప్రజాశక్తి - గుడివాడ : తల్లిదండ్రులను పట్టించుకోని ఈ రోజులలో బండి గోవర్ధనరావు తన తండ్రి బండి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం 250 మంది ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు స్టడి మెటిరియల్ అందిచండం అభినందనీయమని రూరల్ ఎస్.ఐ చంటిబాబు అన్నారు. శనివారం స్థానిక ఏజికె ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు బండి గోవర్ధరావు ఆధ్వర్యంలో మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ,ఎస్టీ బాలబాలికలకు ఉచితంగా స్టడీ మెటిరియల్‌ను రూరల్ ఎస్ఐ చంటిబాబు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి గోవర్ధనరావును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ చిలుకోటి రాజేంద్రప్రసాద్, దళిత నాయకులు రావూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

పెనమలూరు : సుమారు 25 సంవత్సరాల క్రితం నిర్మించిన విష్ణుపురం కాలనీలోని శిథిలమైన రోడ్లు, మురుగునీటి పారుదల వ్యవస్థను బాగు చేయాలని కోరుతూ విష్ణుపురం కాలనీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం శనివారం అందించారు. ఈసందర్భంగా విష్ణుపురం కాలనీ సంక్షేమ సమితి అధ్యక్షుడు వై.నరసింహారావు మాట్లాడుతూ తమ కాలనీ నుంచే వేసిన కృష్ణానది గొట్టాల నుంచి తమకు కూడా నీరు అందించమని అడిగినా స్పందన లేదన్నారు. గడచినన వర్షాకాలం అంతటా వాన నీరు మురుగునీరు కలిసిపోయి నడవలేక నానా బాధలు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను జనవరి మాసం లోపు పరిష్కరించకపోతే నిరాహార దీక్ష చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిగురుపాటి భాస్కరరావు, ఉపాధ్యక్షుడు యన్.వసంతరావు నాయకత్వంలో సాగింది. ప్రదర్శనలో 30 మంది గహ యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణుపురం కాలనీకి తాము పూర్తి అండదండలందిస్తామని పెనమలూరు మండల సిపిఎం నాయకులు ఉప్పాడ త్రిమూర్తులు ప్రకటించారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : వాకర్స్ అసోసియేషన్ గన్నవరం ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో శనివారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ప్రపంచానికి శాంతికి యేసుక్రీస్తు మహిమలను బోధకులు గండ్రపు సురేష్ బోధించారు. సమాజంలో నీతి విలువలతో కూడిన ప్రపంచాన్ని అందరూ కోరుకోవాలని కోరారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కెవిఆర్ కిషోర్ అధ్యక్షత వహించారు. ప్రేమ ,దయ ,మంచితనం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని ఆయన కోరారు. ప్రముఖ న్యాయవాది తిరివీధి వెంకయ్య పర్యవేక్షణలో సెమీ క్రిస్మస్ కేకును పెద్దలందరూ కలిసి కట్ చేశారు .ఈ కార్యక్రమంలో నిడమర్తి నాగేశ్వరరావు, ముక్కామల సుబ్బారావు .,కే ఎన్ బాబురావు, పోలిమెట్ల జయరాజు తదితరులు హాజరు కాగా ప్రముఖ టీవీ గాయకులు వడ్లమూడి జయ్ కుమార్ ఆలపించిన క్రైస్తవ గీతాలు అందరినీ అలరించాయి.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రత్యేక దుస్తులు ధరించి ప్రదర్శనలు నిర్వహించగా విశేషంగా ఆకర్షించాయి. అనంతరం ఇటీవల పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బట్టిప్రోలు విచారణ గురువులు ఫాదర్ మార్టిన్, సెయింట్ ఆన్స్ స్కూల్ కరస్పాండెంట్ మేలీ థామస్, ప్రిన్సిపాల్ అమలాపుష్ప, వైస్ ప్రిన్సిపాల్ మౌని పాల్గొన్నారు



అవనిగడ్డ మండలంలో సెయింట్ ఆన్స్ స్కూల్లో..

జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జాతీయ గణిత దినోత్సవ వేడుకలను నగరంలోని అ(జయ్య గర్ల్స్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి వి.సుబ్బారావు హాజరై విద్యార్థులు శ్రీనివాస్ రామానుజన్ లాంటి మేధావులుగా ఉండాలని సూచించారు. గణిత శాస్త్రం పట్ల ఆసక్తితో అన్ని రకాల అంశాలను సమస్యలకు పరిష్కారం చూపుతూ ముందుకు వెళ్లాలని విద్యార్థులు సూచించారు. విద్యార్థులు స్వయంగా తయారుచేసిన పోస్టర్స్, మోడల్స్ అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ఇలాంటి అనేక కార్యక్రమాలు జరిగినప్పుడు పరిసర ప్రాంత ఉపాధ్యాయులు విద్యార్థులు వచ్చి వీటిని చూసి నేర్చుకొని రాబోయే రోజుల్లో కొత్త ఆవిష్కరణలతో కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ మైనం హుస్సేన్ మాట్లాడుతూ జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఆంధ్ర రాష్ట్రంలో మొదటిసారి ఇక్కడ నిర్మిస్తున్నామని ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు గణిత ఆవిష్కరణలనేవి దేశ అభివృద్ధికి సహాయపడతాయన్నారు. విద్యార్థులు వేసిన పోస్టర్లను, నమూనాలను పరిశీలించిన న్యాయ నిర్ణీతలు అద్భుతమైన ప్రతిభ కనబరిచిన మొదటి ఐదు స్థానాలు సాధించిన వారికి బహుమతి ప్రదానం చేశారు. డిసిబి మాజీ సెక్రటరీ లలిత మోహన్, ఎంఇఒ విజయ రామారావు మొదలగు వారు పాల్గొన్నారు. విద్యార్థులు వేసిన పోస్టర్లను ఆవిష్కరణలో నమూనాలలో వ్యవసాయ క్షేత్రంలో రైతులకు, పార్కులలోను, బ్యారేజ్, బిల్డింగ్స్ కట్టడంలోనూ, రోడ్డు నిర్మాణాలలో శ్రీనివాస రామానుజన్ మ్యాథమెటిక్స్ చేసిన సూత్రాలు వాటి ఉపయోగాలను విద్యార్థులు ఆ పోస్టర్లలోనూ వారు వేసిన నమూనాలలోనూ తెలిపారు.

ఖోఖో జట్లకు ఎంపికలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో జేఎన్టీయూ కాకినాడ సెంట్రల్ జోన్ అంతర కళాశాలల ఖోఖో సెలక్షన్స్ కళాశాల చైర్మన్ మరియు చీరాల శాసనసభ్యులు మద్దులూరు మాలకొండయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య జెఎన్టియుకే స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్యాం కుమార్, వివిధ కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు, 23 కళాశాల జట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కళాశాల చైర్మన్ 23 కళాశాల జట్లకు అందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో ఇంతకుముందు బాక్సింగ్ సెలక్షన్స్ జరిగేవని ఈ సంవత్సరం నుంచి ఖోఖో సెలక్షన్స్ కూడా యూనివర్సిటీ వారు తమకి ఇవ్వడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. అనంతరం జేఎన్టీయూ స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్యాం కుమార్ మాట్లాడుతూ 23 కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం యూనివర్సిటీ వారు నిర్వహించే బాక్సింగ్ సెలక్షన్స్ బాగా జరుగుతున్న కారణంగా ఈ సంవత్సరం ఖోఖో సెలక్షన్స్ కూడా ఆర్కే కళాశాలలో పెట్టడం జరిగిందని, ప్రతి ఒక్క కాలేజీకి పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ లభిస్తాయని ప్రైజులు లభిస్తాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే రామకష్ణ మాట్లాడుతూ కళాశాలలో పోటీల్లో పాల్గొనే విద్యార్థులందరూ కూడా వారి కళాశాలకు పేర్లు తీసుకురావడమే కాకుండా యూనివర్సిటీ కూడా మంచి పేరును తీసుకురావాలని, చదువులో కూడా మంచి మార్కులతో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ఫిసికల్ డైరెక్టర్ వివి మురళీనాథ్ శివశంకర్, మల్లికార్జున్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



వేడెక్కిన విఎంసి రాజకీయం



విజయవాడ నగరపాలక సంస్థ రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే ...రాబోయే నూతన సంవత్సరం మొదటి త్రైమాసికంలో రాజకీయ మార్పు అని వార్యమా!!...అనే దిశగా ఆయా పార్టీల నేతల్లో, కార్పొరేటర్లలో చర్చ జరుగుతోంది. ఎన్నికయిన నాలుగు సంవత్సరాల వరకు మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టకూడదన్న జీఓను ఆధారం చేసుకొని...ప్రస్తుత మేయర్ ఉన్నారే తప్పా లేకపోతే... కూటమి పార్టీలు ఇప్పటికే ఆస్థానాన్ని భరీ చేసేవని బహాటంగానే కౌన్సిల్‌లోని రాజకీయపక్షాల్లో చర్చ జరుగుతుంది. జీఓను పరిగణనలోకి తీసుకున్నా వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు మాత్రమేనని... ఆ తరువాత మార్చి... ఏప్రిల్ మాసాల్లో కౌన్సిల్‌లో మార్పు అనివార్యమని పార్టీలకతీతంగా పలువురు సీనియర్లు వ్యక్తం చేస్తున్నారు. మేయర్ పీఠం అధిరోహించాలంటే కౌన్సిల్‌లో ఉన్న సభ్యుల సంఖ్య ఆధారంగా కూటమి పక్షాలకు 33 మంది సభ్యులుండాలి. ప్రస్తుతం 22 మంది వరకు కూటమి వైపు ఉన్నారని కూటమి పార్టీలు తెలుపుతున్నాయి. మరో 11 మంది కార్పొరేటర్లు అవసరమని, వారిని కూడా త్వరలోనే లాగేసుకునే పని కూటమి పార్టీలు చేస్తాయనే సంకేతాలు వెల్లడవుతున్నాయి. ఇటువంటి పని ఇప్పటికే జరగాల్సి ఉండగా, కూటమి ఎమ్మెల్యేల్లో లోపించిన సమన్వయం, పట్టించుకోకపోవడం, వైసిపి నుంచి కూటమి పార్టీల్లోకి జంప్ అవ్వాలనుకుంటున్న కార్పొరేటర్లు పెడుతున్న డిమాండ్స్‌ను అంగీకరించడానికి కూటమి ఎమ్మెల్యేలు సుముఖుంగా లేకపోవడం, అంతేగాక జరిగే ఖర్చును ఎవరు భరించాలి అనే పలు అంశాల్లో తేడాలున్నందున మేయర్ పీఠం చేజిక్కించుకోవాలనే ప్రక్రియకు కొంత జాప్యం జరుగుతుందని టిడిపిలోని పలువురు సీనియర్లు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఏదో ఒక రకంగా వైసిపి కార్పొరేటర్లపై వత్తిడి తీసుకురావడం, స్థానిక డివిజన్లలో పనులు కానీయకుండా రకరకాల ఇబ్బందులకు గురి చేయడం.. వివిధ రూపాల్లో వచ్చే రాబడికి గండి కొట్టి, అన్ని రకాలుగా బిగింపు చేస్తే చచ్చినట్లు... తమ వైపుకు రాకపోతారా అనే ధీమాలో కూటమి ఎమ్మెల్యేలున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వైఖరి కారణంగానే వైసిపి కార్పొరేటర్లు తమ వైపుకు తిప్పుకునే అంశంలో ఆలస్యానికి ముఖ్య కారణమని టిడిపి సీనియర్ కార్పొరేటర్లు ఒకింత కినుకు వహిస్తున్నారు. "నేను వారిని బతిమలాడటం ఎందుకు...వాళ్లకు అవసరమనుకుంటే...ఏదో ఒక నాటికి వారు రాకపోతారా" అనే బొండా ధీమా వీడాలని పలువురు ఆ పార్టీ కార్పొరేటర్లు వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ, తూర్పు ఎమ్మెల్యేలు పాత్ర ఏమి లేదని, జరగాల్సిందల్లా సెంట్రల్‌లోనేనని కూటిమి కార్పొరేటర్లు వ్యక్తం చేస్తున్నారు. అయితే పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకైనా... ఎమ్మెల్యేల్లో త్వరలోనే మార్పు రాక తప్పదని... సెంట్రల్ నుంచి వైసిపిలో నుంచి జంప్ అవ్వడానికి చాలా మంది రడీలో ఉన్నట్లు టిడిపి కార్పొరేటర్లు చెప్పుకుంటున్నారు. మొత్తానికి పిల్లిమెడలో గంట ఎవరు కడ్తారన్న పరిస్థితి కూటమి ప్రజాప్రతినిధుల్లో తయారయింది. ఎవరికి వారే యమునా తీరు అన్నట్లు తయారయింది. నగరపాలక సంస్థ అభివృద్ధి పట్లకానీ, ఇక్కడి రాజకీయ మార్పులపై ఎమ్మెల్యేల్లో అంతగా ఆసక్తి లేదని చర్చ లేకపోలేదు... అయితే కౌన్సిల్ లోపల, వెలుపుల ఇటీవల చోటు చేసుకుంటున్న పలు పరిణామాలు...మార్పులు–చేర్పులు... గడిచిన ఈ మూడు కౌన్సిల్ సమావేశాలు జరిగిన తీరును పరిశీలిస్తే..పేరుకే వైసిపి అధికారపక్షం తప్పా...కూటమి పార్టీల సభ్యులే అధిపత్యం చెలాయిస్తున్నారని చెప్పక తప్పదు. అంతేగాక నగరంలో జరిగే పలు అభివృద్ధి, ఇతర కార్యక్రమాలకు మేయర్‌ను దూరంగా ఉంచడమే గాక, కనీసంగా ప్రోటోకాల్ ప్రకారం సమాచారం ఇవ్వకపోవడం, ముఖ్యంగా మేయర్‌కు– కమిషనర్‌కు కూడా సమన్వయం లేకపోవడం, అంతా వన్‌సైడ్ అన్నట్లుగా విఎంసిలో కార్యకలాపాలు జరుగుతున్న తీరును గమనిస్తే...రానున్న మార్చి– ఏప్రిల్ మాసంలో మేయర్ పీఠంను కూటమి పార్టీలు కైవశం చేసుకోవచ్చుననే జోరుగా సంకేతాలు వెలువడుతున్నాయి. కౌన్సిల్‌లోని అధికార వైసిపికి చెందిన పలువురు కార్పొరేటర్లు కూటమి పార్టీల్లోకి జంప్ అవుతుండటం, ఇదే రీతిలో పార్టీ ఫిరాయించడానికి మరికొంత మంది కూడా రడీలో ఉన్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయని కూటమి సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. అయితే వైసిపి జరుగుతున్న పరిణామాలను గమనిస్తూ...ఏది జరిగితే అది జరుగుతుందనే గుమ్మనంగా ఉంది. అయితే కూటమి ఎమ్మెల్యేల్లోని ఒకరు తమకు ఏదో ఒక రకంగా పరోక్షంగా న్యాయం చేయకపోతారా అనే ఆశ–ఆలోచనను వైసిపిలోని ఒక వర్గం ఉందని తెలుస్తుంది. ఏది ఏమైనా...ఫిబ్రవరి తరువాత కౌన్సిల్‌లో రాజకీయ మార్పులు అనివార్యమనే దిశగా చర్చ జరుగుతుంది.

- విహెచ్ఆర్

విజయవాడ చిల్డ్రన్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

కొండపల్లి క్రీడోత్సవ్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విజయవాడ చిల్డ్రన్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ కొండపల్లి డివిజన్ ఆధ్వర్యంలో కొండపల్లి గ్రామ జిల్లా పరిషత్ హైస్కూలు (బాలుర)లో 21న అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. కొండపల్లి క్రీడోత్సవ్ (బాలల ఆటల పోటీలు)లో జి.కొండూరు, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి రూరల్ మండలాలకు సంబంధించిన ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో లాంగ్ జంప్, షార్ట్ పుట్, రన్నింగ్, సాక్రేస్ ఇతర పోటీలలో విద్యార్థులు పాల్గొని బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారిని చెరుకూరి పుష్పలత, అసోసియేషన్ అధ్యక్షులు దేవినేని జోని కుమారి, గౌరవ అధ్యక్షులు దేవినేని కిషోర్ కుమార్, సభ్యులు పీకే సాంబశివరావు, వి మురళీమోహన్, కోశాధికారి ఎస్‌విఎస్ఎస్ ప్రసాద్, సర్దార్ సాహేబ్, సెంట్రల్ కమిటీ సభ్యులు ఏసయ్య బాబు, ఇతర విద్యాసంస్థల అధిపతులు, విద్యాసంస్థల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, న్యాయనిర్ణేతలుగా శ్రీహరి, రవికుమార్ వ్యవహరించారు. ఆటల పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌గా క్రాంతి హైస్కూల్ కొండపల్లి, రన్నర్ అప్ గా క్రాంతి హైస్కూల్ కవులూరు, మూడో స్థానంలో స్వాతి విద్యానికేతన్ గొల్లపూడి నిలిచినట్లు కొండపల్లి డివిజన్.కార్యదర్శి మహమ్మద్ హబీబుల్లా తెలిపారు.



ఆటల పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

'ద్రవిడ సూరీడు' పుస్తకావిష్కరణ

ద్రవిడ సూరీడు పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సీనియర్ పాత్రికేయులు రచయిత అన్నవరపు బ్రహ్మయ్య రచించిన 'ద్రవిడ సూరీడు' (కరుణానిధి రాజకీయ జీవిత చరిత్ర) పుస్తకాన్ని శనివారం విజయవాడ భవానీపురం పున్నమి హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో సీనియర్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, తెలంగాణ బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు ఆవిష్కరించారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎం.రవీంద్రనాథ్ బాబు సభకు అధ్యక్షత వహించిన ఈ సభలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి బిఎస్పి నాయకులు డాక్టర్ జె. పూర్ణచంద్రరావు, చిరంజీవులు మాట్లాడారు. రాజకీయ అధికారులు రెడ్లు , కమ్మ సామాజిక వర్గం వారు బీసీలను తమ అనుచరులుగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర్‌రావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు బీసీలకు పూర్తిస్థాయిలో అందాలంటే బీసీ కుల గణన జరగాలన్నారు. బీసీ నాయకులు కొలనుకొండ శివాజీ, విద్యావేత్త ఎన్.వి.రావు, బీసీ టైం పత్రిక సంపాదకులు సూర్యారావు మాట్లాడుతూ బీసీ నేతలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సగటు తలసరి ఆదాయం రికార్డ్ స్థాయిలో ఉన్నదని తెలిపారు. రచయిత డాక్టర్ ఎం. ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా కరుణానిధి చేసిన అభివృద్ధి అనేక రాష్ట్రాలలో ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. పుస్తకాన్ని సీనియర్ పాత్రికేయులు సి హెచ్‌వివి.సత్యనారాయణ సమీక్షించారు. పుస్తక రచయిత అన్నవరపు బ్రహ్మయ్య మాట్లాడుతూ బీసీ హక్కుల కోసం పోరాడే వారు కరుణానిధి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సభలో మల్కాపురం కనకారావు , బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి తదితరులు ప్రసంగించారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

రుద్రవరంలో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం రుద్రవరం గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద శనివారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మాధురి రైతులు, తహశీల్దార్ జె.సుశీలదేవి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య విఆర్యో విజయకుమార్, నాగజ్యోతి సర్వేయర్, వివిధ శాఖల అధికారులులు హాజరయ్యారు. పట్టాదారు పాసుపుస్తకాలకు 4 అర్జీలు, సర్వే కొరకు 3 అర్జీలు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ డివిజనల్ అధికారి రుద్రవరంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు అధికారులు అందుబాటులో ఉంటున్నారా లేదా అని గన్ని బ్యాగ్స్ అందిస్తున్నారా లేదా అని రైతులను వివరాలడిగి తెలుసుకొన్నారు. అన్ని సక్రమంగా ఉన్నాయని వారు తెలిపారు. నాయకులు మాదల సాంబశివరావు, భీమిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు

గ్రామసభల ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి వత్సవాయి : గ్రామ సభల ద్వారా రైతులు భూ సమస్యలను పరిష్కరించు కోవాలని వత్సవాయి తహశీల్దార్ ఎస్.నరసింహా రావు అన్నారు. మండలంలోని పోలంపల్లి గ్రామంలో శనివారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులు పొలాలు ఉండి పట్టాదారు పాస్ పుస్తకాలు లేనివారు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అడంగల్‌లో చేర్పులు మార్పులుంటే దరఖా స్తులు చేసుకుంటే పరిష్కరిస్తామ న్నారు. పాస్ పుస్తకాల కోసం 20 మంది, అడంగల్ చేర్పులు మార్పులు కోసం 21మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు.